కామిశెట్టి వెంకట్ స్ఫూర్తిదాయకం : కలెక్టర్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: మానసిక వైకల్యం జయించిన కామిశెట్టి వెంకట్ ప్రతిభ దివ్యాంగులకు స్ఫూర్తి దాయకమని జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ పేర్కొన్నారు. శుక్రవారం ప్రొద్దుటూరులో వెంకట్ ఫౌండే షన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మూడవ వార్షికోత్సవ వేడుకలలో కలెక్టర్ లోతేటి శివశంకర్, ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సంధ ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పుట్టుకతోనే దివ్యాంగులుగా పుట్టి తల్లిదండ్రుల కృషితో మానసిక వైకల్యాన్ని జయించి ప్రతిభా పాటవాలతో అనేక అవార్డులు, రివార్డులు పొందడం అభినందనీయం అన్నారు. వెంకట్ ప్రతిభ పాటవాలను తెలుసుకొని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. వెంకట్ తల్లి విశాలాక్షి -5లో

విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

శనివారం 14, సెప్టెంబర్ 2024 8 పేజీలు

ప్రతి బాధిత మహిళకు

అండగా ఉంటాం

రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ గజ్జల వెంకటలక్ష్మి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాష్ట్రంలో మహిళా సాధికారత కోసం మహిళల రక్షణ కోసం, మహిళల భద్రత కోసం మహిళా కమిషన్ ఎల్లవేళలా పనిచేస్తుందని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ గజ్జల వెంకటలక్ష్మి అన్నారు. శుక్రవారం స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ గజ్జల వెంకటలక్ష్మి పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగారా ష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ గజ్జల వెంకటలక్ష్మి మాట్లాడుతూ జాతీయ మహిళా కమిషన్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా కార్యక్రమం అయినటువంటి రాష్ట్రీయ 7వ "పోషణ్ మా" కార్యక్రమం జైళ్ళ నందు నిర్వహించడం జరుగుతోందని అన్నారు. కడప మహిళా ప్రిజన్స్ లో ముఖ్యంగా పోషకాహార లోపం, సమతుల్యత లేకపోవడం వల్ల కలిగే అనర్ధాలు అనేకం కాబట్టి, పోషకాహారం కచ్చితంగా చేస్తూ చట్టం చేయడం జరిగిందన్నారు. పోషకాహారాన్ని ప్రతి ఒక్క మహిళకు, పిల్లలకు కచ్చితంగా అందాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక రకాలైనటువంటి పథకాల ద్వారా, సంక్షేమ పథకాల ద్వారా కూడా మహిళలను బలోపేతం చేయడం జరుగుతుందన్నారు. మహిళలు గర్భవతులు -5లో

కృషికి ప్రత్యామ్నాయం లేదు

ప్లాటినం ఉత్సవాల్లో కలెక్టర్ వెల్లడి

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : తెలుసుకోవాలనే తపన కలిగి మారుతున్న కాలమాన పరిస్థితులకు తగ్గట్లు తమను తాము మార్చుకోవడానికి సిద్ధంగా ఉన్న వారు జీవితంలో అభివృద్ధి సాధిస్తారని జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి పేర్కొన్నారు. కడప నగరంలోని ఆర్ట్స్ కళాశాల 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్లాటినం జూబ్లీ ఉత్సవాలను ఆయన ప్రారంభించారు. శుక్రవారం కడప ఆర్ట్స్ కళాశాల 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని పెద్ద ఎత్తున జూబ్లీ ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్న ప్రిన్సిపల్ డా.జి.రవీంద్రనాథ్‌ను అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇక్కడ విద్యనభ్యసించిన వారు కళాశాలకు ఎనలేని కీర్తిప్రతిష్టలు తీసుకువచ్చారని ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులు కూడా డిగ్రీని చిన్నచూపు చూడకుండా ముందడుగు వేయాలని సూచించారు. కడప ఎమ్మెల్యే మాధవిరెడ్డి మాట్లాడుతూ 1992లో ఇంటర్మీడియేట్ విద్యను ఇక్కడే పూర్తి చేశానని గత జ్ఞాపకాలను ఆమె గుర్తుచేసుకున్నారు. ఆనాడు ర్యాగింగ్‌కు వ్యతిరేకంగా విద్యార్థి లోకాన్ని మేల్కొలపడం జరిగిందన్నారు. కళాశాల ప్రధానాచార్యులు డా.జి.రవీంద్రనాథ్ మాట్లాడుతూ 1948లో ఏర్పాటైన ఆర్ట్స్ కళాశాల నేటి వరకు ఎదిగిన క్రమాన్ని విపులంగా వివరించారు.

జాతీయ స్థాయి సంస్థలు ఇచ్చే ర్యాంకుల్లో ఎంతో ముందు వరుసలో ఆర్ట్స్ కళాశాల ఉండడం మనకు గర్వకారణమన్నారు. ముందు ముందు మరింత అభివృద్ధి చెంది ఎంతో మంది మేధావులను తయారు చేస్తుందని ప్రస్తుతం ఎంతో అనుభవం కలిగిన ప్రొఫెసర్లు కళాశాలలో విధులు నిర్వహిస్తున్నారని మొదటి సంవత్సరం చేరే విద్యార్థులు ఈ విషయం గమనించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, ప్రస్తుత విద్యార్థులు పాల్గొని ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.

స్వచ్ఛతా హీ సేవాను విజయవంతం చేయండి

కలెక్టర్ శ్రీధర్ చామకూరి

విశాలాంధ్ర-రాయచోటి : జిల్లాలో ఈ నెల 17 నుంచి వచ్చే నెల ఒకటో తేదీ వరకు 'స్వచ్ఛతా హీ సేవా' పేరుతో వివిధ విస్తృత కార్యక్రమాలు విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి డివిజన్ మండల స్థాయి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరు క్యాంపు కార్యాలయం నుంచి డివిజన్, మండల స్థాయి అధికారులు, మున్సిపల్ అధికారులు, ప్రత్యేక అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, డి.ఆర్.ఓ సత్యనారాయణరావు, జిల్లా అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అక్టోబర్ 2న స్వచ్ఛభారత్ దివస్ నిర్వహించుకుంటున్న నేపథ్యంలో ఈ నెల 17 నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీ, గ్రామ పంచాయతీలలో "స్వచ్ఛతా హీ సేవా"కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. షెడ్యూల్ ప్రకారం 15 రోజుల పాటు జరగనున్న స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాలను -5లో

నీటి మళ్లింపు పనులకు శ్రీకారం

బోరుబావుల్లో పెరగనున్న నీటి మట్టం

గ్రామీణులకు సమృద్ధిగా తాగునీరు:ఎమ్మెల్యే పుత్తా చైతన్యరెడ్డి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : కమలాపురం నియోజకవర్గంలోని పలు ప్రాంతాల రైతాంగ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని మొగమూరు వంక ద్వారా పాపాగ్ని నదిలోకి నీటిని మళ్లించే పనులకు శ్రీకారం జరిగిందని కమలాపురం ఎమ్మెల్యే పుత్తా చైతన్యరెడ్డి, తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి అన్నారు. శుక్రవారం వీరపునాయునిపల్లె మండలం అడవి చెర్లోపల్లె గ్రామ సమీపంలో -5లో

సీతారాం ఏచూరికి ఘన నివాళులు

విశాలాంధ్ర - జమ్మలమడుగు : లౌకిక ప్రజాస్వామిక ప్రత్యామ్నాయాన్ని నిలబెట్టడంలో తెలుగు సమాజం నుండి జాతీయ స్థాయిలో బలమైన ముద్ర వేయడంలో మీకు మీరే సాటి అని జమ్మలమడుగు ఏఐటీ యూసీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు ప్రసాదు, ప్రతాప్ అన్నారు. శుక్రవారం స్థానిక మాస్టర్ పాయింట్ నందు ఏచూరికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీతారాం ఏచూరి పార్థివ దేహాన్ని విద్యార్థుల బోధన, రీసెర్చ్ కోసం ఉపయోగపడేలా ఎయిమ్స్ హాస్పిటల్ కు ఆయన కుటుంబం అప్పగించింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు గంగాధర్, యాకోబు, ప్రభావతి, వినోద్, దాసు, జయపాల్, రాజేష్, భవన నిర్మాణం కార్మిక సంఘం నాయకులు నాగేంద్ర, హరి పాల్గొన్నారు.

పౌష్టికాహారం తీసుకోవాలి

విశాలాంధ్ర-రామాపురం: మహిళలు, గర్భవతులు, బాలింతలు, పిల్లలు రక్తహీనత బారిన పడకుండా మంచి పౌష్టికాహారం తీసుకోవా లని లక్కిరెడ్డి పల్లి ప్రాజెక్టు గువ్వల చెరువు సెక్టార్, సూపర్ వైజర్ పిలుపు నిచ్చారు. రామాపురం మండలం గువ్వలచెరువు. బంగ్లాదేశ్ అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం పౌష్టికాహారం మహోత్సవము నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పౌష్టికాహారం పై అవగాహన కలిగి ఉండాలని ఆకుకూరలు, కూరగాయలు. ఐరన్ ఎక్కువగా ఉన్న చిరుధాన్యాలు- బెల్లం, అంగన్వాడీ లో ఇచ్చే ఫుడ్ గర్భిణీలు బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్,. హుసేనమ్మ, ఏఎన్ఎం ఆశా వర్కర్లుజి ఎం ఎస్ కేఅంగన వాడి వర్కులు తల్లులు పాల్గొన్నారు.

వరద బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: విజయవాడ సిటీ, సింగ్ నగర్ మరియు పైపుల వీధిలో శుక్రవారం నాడు ప్రొద్దుటూరు పట్టణం నుండి విజయవాడ వరద బాధితుల కోసం నిత్యవసర సరుకులు మరియు చీరలు పంపిణీ కార్యక్రమంలో మన ప్రజాసేవ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మరియు సంఘ సేవ న్యూస్ ఛానల్ అధినేత ఎండీ అయూబ్ ఖాన్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మన ప్రజాసేవ సమితి ప్రధాన కార్యదర్శి హరియాదవ్, ఉపాధ్యక్షులు నరసింహ, యువత ప్రధాన కార్యదర్శి యూసుఫ్, సహాయ కార్యదర్శి ఫర్హాన్, రఫి, సైరాబాను, మొహముదా పాల్గొన్నారు.

రూ.1లక్ష సహాయం: విజయవాడ వరద బాధితులకు ప్రొద్దుటూరు తొగటవీర క్షత్రియ సంఘం తరపున రూ. 1 లక్ష రాష్ట్ర ప్రభు త్వానికి పంపాలని స్థానిక ఎమ్మెల్యే నంద్యాల వరద రాజుల రెడ్డిని కలిసి

చెక్కును అందజేశారు. సంఘం నాయకులు పట్టుపోగుల పుల్లయ్య, శివాలయం మాజీ చైర్మెన్ పల్లా శంకర్ నారాయణ, బొర్రా రామాంజనేయులు పాల్గొన్నారు.

ఇలియాస్ బాష మృతిపై శ్రీకాంత్ రెడ్డి సంతాపం

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: రాయచోటి మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాష తండ్రి ఇలియాస్ బాష అనారోగ్యం తో శుక్రవారం ఉదయం 10 గంటల కు మృతి చెందారు. ఇలియాస్ బాష మృతిపట్ల వైఎస్ఆర్ సీపీరాష్ట్ర ప్రధాన కార్యదర్శి ,మాజీ ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి సంతాపం తెలిపి, వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆకాంక్షిం చారు. వారి కుటుంబ సభ్యులను ఫోన్ ద్వారా పరామర్శించారు.

దేశాన్ని విశ్వ గురువుగా మార్చిన ఘనత ఉపాధ్యాయులదే

విశాలాంధ్ర -రాజంపేట: భారతదేశాన్ని విశ్వ గురువుగా మార్చిన ఘనత ఉపాధ్యాయుల దేనని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సుగవాసి బాలసుబ్రమ ణ్యం తెలిపారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యం లో స్థానిక గీతాంజలి డిగ్రీ కళాశాలలో కళాశాల అధినేత ఎస్వీ రమణ ఆధ్వర్యంలో నిర్వహించిన గురుపూజోత్సవం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన గురువులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రపంచంలో ఉన్నటువంటి అన్ని కంపెనీలలో ఉన్నటువంటి సీఈఓలలో అత్యధిక శాతం వారు భారతదేశంకు చెందిన వారే ఉన్నారని తెలిపారు. మీరందరూ కూడా మన దేశంలోని ఉపాధ్యాయుల వద్ద విద్యాబుద్ధులు నేర్చు కున్న వారే అని గుర్తు చేశారు. వారందరినీ సీఈఓలుగా తీర్చిదిద్దిన ఘనత మన ఉపాధ్యాయులదేనని తెలిపారు. అనంతరం 10 మంది ఉత్తమ ఉ పాధ్యాయులను ఘనంగా సత్కరించారు. అనంత లైన్స్ క్లబ్ రాజంపేట అధ్యక్షుడు నరసింహ రాజు, జోన్ చైర్మన్ సుబ్ర మణ్యం రాజు, రీజియన్ - చైర్మన్ సాంబావు వెంక ట రమణ, కోశాధికారి నరసింహ, డాక్టర్ సుధాకర్, టి. లక్ష్మీనారా యణ, నాగేశ్వర రావు, సిరాజుద్దీన్, భాష, వెంకటసుబ్బయ్య, అబ్దుల్లా, పెనిగలపాటి చంద్ర, తదితరులు మాట్లాడుతూ రాజంపేట లయన్స్ క్లబ్ తరపున చేస్తున్న సేవా కార్యక్రమాల గురించి వివరించారు. ఈ కార్యక్రమం లో సన్మాన గ్రహీతలు ఎం సుధాకర్ రాజు, కే రాధ కే సుధాకర్ ఎం ఈశ్వర్ నాయక్, సి.సాయి ప్రసాద్ వి వెంకటేశ్వరరెడ్డి సి మల్లికార్జున రాజు ఎస్ అన్వర్ భాష వి సూర్యనారాయణ పి సుబ్బరాయుడు రామ్మోహన్ ల తోపాటు టిడిపి నాయకులు టి.సంజీవరావు, బాసినేని వెంకటేశ్వర నాయుడు, ఫిజికల్ డైరెక్టర్ షామీర్ భాష, డివి రమణ, సుధాకర్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎంసి అనుమతిని ఉపసంహరించుకోవడం సరికాదు

విశాలాంధ్ర-పులివెందుల: రాష్ట్రానికి ఎంతో అవసరమైన పులివెం దుల వైద్య కళాశాలకు నేషనల్ మెడి కల్ కమిషన్ (ఎన్ఎంసి) అనుమతిని ఉపసంహరించు కోవడం అంగీకారయోగ్యం కాదని ఈ నిర్ణయం వల్ల మన యువతకు వైద్య విద్య అందుబాటులో లేని పరిస్థితి ఏర్పడిందని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఇటువంటి నిర్ణయం రాష్ట్రంలోని ఆరోగ్య వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపిస్తుందన్నారు. ప్రభు త్వం తక్షణమే స్పందించి ఈ సమస్యకు పరిష్కారం చూపించకపోతే, ప్రజల ఆరోగ్యం, విద్యా అవకాశాలు తీవ్రంగా నష్టపోతాయి. వైద్య విద్యా రంగంలో ఆడుకున్న ఈ సమయాన్ని జాప్యంవల్ల, రాష్ట్రానికి అనేక సవాళ్లను ఎదుర్కొనాల్సి వస్తుందన్నారు. ఈ ప్రస్తావనలను దృష్టిలో పెట్టుకుని, ప్రభుత్వానికి ఈ విషయంపై కచ్చితమైన చర్యలు తీసుకోవాలని, అంతర్జాతీయ ప్రమాణాల పరంగా వైద్య విద్యా ప్రాప్తి పునరుద్ధరణ కోసం నాణ్యమైన ప్రయత్నాలను చేపట్టాలని మా ఆకాంక్ష అన్నారు. సీఎం చంద్రబాబు పులివెందుల, కడప జిల్లా పట్ల చూపిస్తున్న దుర్మార్గమైన ఆపద్ధర్మాన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నా మన్నారు. మీరు పరస్పర ప్రతీక్షముల కోసం ప్రజా సంక్షేమాన్ని కురిపిస్తున్న చర్యలు, పాలనలో బాధ్యతా నిర్లక్ష్యాన్ని మాత్రమే సూచిస్తున్నాయన్నారు. పురోగమనాన్ని, అభివృద్ధిని పట్ల ఉన్న మీ అక్షిప్తమైన పద్ధతులు, మీ స్వార్థపూరిత పథకాలు, ప్రజల న్యాయం మరియు అభివృద్ధి పైకి చూపించిన నిధానములు కడప జిల్లాను నిరుపేదల మధ్య నిలిపేలా చేశాయని పేర్కొన్నారు. మీ ప్రతీకార రాజకీయాలు రాష్ట్ర ప్రజల మనో భావాలను కించపరిచాయని, వాటి వలన అర్థవంతమైన అభివృద్ధి చేపట్టబడలేదని తెలిపారు. ప్రజలు మీ హస్తం నుండి తక్షణమే ఆర్థిక, సామాజిక, వైద్య అభివృద్ధి కోసం ఆశిస్తుందన్నారు. మీరు ప్రతీకార రాజకీయాలకు తెగించి, ప్రజల ప్రయోజనాలను సమర్థవంతంగా పరిగణించి, కడప జిల్లాకు నిజమైన అభివృద్ధి చెందించేలా చర్యలు తీసుకోవాలని విన్నవిస్తున్నట్లు వరప్రసాద్ వెల్లడించారు.

ఊరూరా నిమజ్జన కార్యక్రమాలు

విశాలాంధ్ర-రాయచోటిటౌన్: మండల వ్యాప్తంగా వినాయక చవితి పురస్కరించుకొని ఏర్పాటు చేసిన గణనాథులను ఏడవ రోజు నిమజ్జన కార్యక్రమంలో భాగంగా గంగ ఒడికి గణనాథుని చేర్చారు. నిమజ్జన కార్యక్రమాలు మండలంలోని అడవి కమ్మ పల్లె, బోయపల్లె ,ఇందిరా నగర్ కాలనీ, అంబేద్కర్ నగర్ కాలనీ, సంబేపల్లి సంతరూటు తో పాటు పలుచోట్ల విగ్రహాల ఊరేగింపు నిర్వహించారు. సంబేపల్లి వినాయక మండపం వద్ద రాష్ట్ర రవాణా యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లె రాంప్రసాద్ రెడ్డి తనయుడు నిచ్చల్ నాగిరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

చల్లా రాజగోపాల్ ఆధ్వర్యంలో అన్నదానం

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు, కృష్ణాలయ కమిటీ చైర్మన్ చల్లా రాజగోపాల్ యాదవ్ 32వ వార్డులోని వసంతపేటలోని ఆయన నివాసం వద్ద వినాయకుడి విగ్రహం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో స్వీటు, బెల్లం పాయసం, చిత్రాన్నం, వంకాయకూర, తెల్లన్నం, సాంబారు, పెరుగన్నం, టమోట చట్నీతో మంచి రుచికరమైన భోజనాన్ని స్వయంగా చల్లా రాజగోపాల్ వడ్డించారు.

ఐకార్ పీజీ పరీక్షల్లో ఫుడ్‌టెక్నాలజీ విద్యార్థులకు ఉత్తమ ర్యాంకులు

విశాలాంధ్ర- పులివెందుల: ఈ ఏడాది 2024 తమ కళాశాల విద్యార్థులు "ఇండి యన్ కౌన్సిల్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ (ఐకార్)" నిర్వహించిన "పీజీ (ఏఐఈఈఏ) పరీక్షల్లో" ఉత్తమ ర్యాంకులు సాధించారని ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్. ఎమ్.మాధవ గారు తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది ఐకార్ ప్రకటించిన ఫలితాల్లో కళాశాలకు చెందిన సాయి చంద్ర శేఖర రెడ్డి అనే విద్యార్థికి ఈడబ్ల్యుఎస్ కేటగిరీలో దేశ వ్యాప్తంగా 5 వ ర్యాంకు అలాగే అబ్దుల్ కలామ్ అనే విద్యార్థి ఓబీసీ కేటగిరీలో 92 వ ర్యాంకు సాధించారని తద్వారా పులివెందుల ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాలకు ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వ విద్యాలయంకు మంచి పేరు తీసుకువచ్చా రని తెలిపారు. రాబోయే సంవత్సరంలో ఇటువంటి పోటీ పరీక్షల్లో మరింత మెరుగైన ఫలితాలు కళాశాల విద్యార్థులు సాధిస్తారు అని ఆశాభావం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా ప్రతిభ చాటిన ఇద్దరు విద్యార్థులను, ఇటువంటి ఉత్తమ ఫలితాలకు కారణమైన కళాశాల అధ్యాపకులను అసోసియేట్ డీన్ డాక్టర్. ఎమ్.మాధవ ప్రత్యేకంగా అభినందించారు.

విద్యార్థుల్లో ఆలోచన శక్తి పెంపొందించాలి

విశాలాంధ్ర-గాలివీడు: పోటీ పరీక్షల ద్వారా



విద్యార్థుల్లో ఆలోచన శక్తిని పెంపొందించాలని ప్రధానోపాధ్యాయులు ఎమ్. శ్రీనువాసులు పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని నూలివీడు జిల్లాపరిషత్ హైస్కూల్ లో ఏకలవ్యా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీ పరీక్షల్లో 2024 సంవత్సరానికి గాను ప్రతిభ కనబరచిన విద్యార్థులకు బహుమతులు,సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. అందులో భాగంగా సీనియర్స్ విభాగంలో మీనాక్షి,లక్ష్మి,సురేష్ లు మొదటి మూడు స్థానాల్లో నిలవగా,జూనియర్స్ విభాగంలో కార్తీక్,లావణ్య, ఖుబ్రా వరుసగా మూడు స్థానాల్లో నిలిచారు. ఈకార్యక్రమంలో విద్యావాహిని ఉపాధ్యక్షులు ఎస్.మనోహర్,ఏకలవ్యా ఫౌండేషన్ ప్రతినిధి ఎస్.ఫయాజ్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రూ. 32వేలు పలికిన లడ్డు: మండల

కేంద్రంలోని చిలకలూరిపేట వినాయకుడి లడ్డు రూ.32000 కు ఆవులకుంట వెంకటరమణ వేలంపాటలో దక్కించుకున్నారు. వారం రోజులుగా అత్యంత భక్తిశ్రద్ధలతో ఆ లంబోదరుణ్ణి పూజించిన గ్రామ ప్రజలు,అనంతరం నిమర్జనం మహోత్సవాన్ని కూడా బాణాసంచా,డప్పులు వాయిద్యాల మధ్య అత్యంత వైభవోపేతంగా శోభాయాత్ర నిర్వహించారు.చివరి ఘట్టంగా స్వామి వారి లడ్డు ప్రసాదం,చెరుకులు, పట్టువస్త్రాలను వేలంపాటలో దక్కించు కోవడానికి భక్తులు పెద్దఎత్తున ఉత్సాహంగా పాల్గొన్నారు.

వెలిగల్లు కుడికాలువ నీరు నిలుపుదల: వెలిగల్లు జలాశయంలో నీటి నిల్వలు తగ్గిన దృష్ట్యా కుడికాలువ నీటిని నిలుపుదల చేస్తున్నట్లుగా వెలిగల్లు ప్రాజెక్టు డిఈఈ శిరీష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గాలివీడు,రాయచోటి మండలాలకు విధిగా శుద్ధి చేసిన నీటిని త్రాగునీటి అవసరాల కోసం ఉపయోగించాల్సి వున్నందున కొంత నీటి నిల్వలను వుచుతున్నట్లు తెలిపారు.తదుపరి నీటి నిల్వలు పెరిగిన అనంతరం వ్యవసాయ అవసరాలకు సాగు నీటిని కాలువల ద్వారా అందించడం జరుగుతుందన్నారు.

గ్రామాల వైపు చూడని ప్రభుత్వ వైద్యులపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - జమ్మలమడుగు : కడప జిల్లా వ్యాప్తం గా వైరల్ ఫీవర్, డెంగు, మలేరియా, టైఫాయిడ్ జ్వరా లు అధికంగా గ్రామీణ ప్రాంత ప్రజలకు వస్తున్నాయని, కానీ గ్రామీణ ప్రాంతాల వైపు వైద్య అధికారులు కన్నెత్తి చూసిన పాపాన పోలేదని రాష్ట్ర మాల మహానాడు జాతీయ అధ్యక్షులు రామోజీ ఇమ్మానియేల పేర్కొన్నారు. శుక్రవారం జమ్మలమడుగు మండలంలోని మోరగుడి పీహెచ్ సి నందు ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుత సీజన్లో జమ్మలమడుగు మండలంలోని అనేక గ్రామాల ప్రజలు వైరల్ జ్వరాలతో అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. లక్షల రూపాయలు జీతం గా తీసుకుంటున్న ప్రభుత్వ వైద్యులు నిర్లక్ష్యంగా విధులు నిర్వహి స్తున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా జమ్మలమడుగు మండలంలోని ప్రతి గ్రామాన్ని ప్రభుత్వ వైద్యులు సందర్శించి మెడికల్ క్యాంపులు నిర్వహించాలని అన్నారు. లేనిపక్షంలో రాష్ట్ర మాల మహానాడు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని ఆయన హెచ్చరించారు.

జీఓ నంబర్ 115 ను రద్దు చేయాలి

విశాలాంధ్ర- గాలివీడు: గత ప్రభు త్వం అమలు చేస్తున్న జీవో నెంబర్ 115 ను వెంటనే రద్దు చేయాలి అని స్టాఫ్ నర్సులు డిమాండ్ చేశారు. శుక్రవారం జీవో 115 కు వ్యతిరేకంగా గాలి వీడు పిహెచ్సీ ఎదుట ఆరోగ్య సిబ్బం దితో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ గత ప్రభుత్వం ఏఎన్ఎమ్ లకు జియన్ యమ్ లుగా శిక్షణ ఇచ్చి వీరిని ప్రభుత్వ ఆసు పత్రులలో కాంట్రాక్ట్ పద్దతిలో నియమిం చారన్నారు. కాంట్రాక్ట్ పద్దతి లో పనిచేయు స్టాఫ్ నర్సులను రెగ్యులర్ చేసిన తర్వాతే ఏఎన్ఎమ్ లను స్టాఫ్ నర్సులు గా నియ మించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్సులు మల్లేశ్వరి, శారద, ఎంపీ హెచ్ ఓ శ్రీనివాసులు రెడ్డి, సూపర్ వైజర్ దేవేంద్రారెడ్డి, సీనియర్ సహాయకులు ప్రసాద్ పాల్గొన్నారు.

బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం

విశాలాంధ్ర- ప్రొద్దుటూరు: భారతీయ జనతా పార్టీ దేశవ్యాప్తంగా ఏర్పాటుచేసిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పట్టణంలోని విజయ్‌కుమార్ హాల్ సర్కిల్ వద్ద సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా సెక్రటరీ అరకటవేముల హరినారాయణ బీజేవైఎం మాజీ సెక్రటరీ నరేష్, అసెంబ్లీ కో కన్వీనర్ పర్లపాడు గౌరీ శంకర్, బీజేవైఎం జిల్లా సెక్రటరీ పృధ్వీనారాయణ, ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షులు నరేంద్ర, రాఘవేంద్ర మరియు బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొని సభ్యత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. భారతీయ జనతాపార్టీపై అభిమానం ఉన్న వారందరూ కూడ ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొనాలని జిల్లా సెక్రటరీ అరకటవేముల హరినారాయణ పిలుపునిచ్చారు.

కస్తూర్బా పాఠశాలలో అన్నదానం

విశాలాంధ్ర- పులివెందుల: వేముల కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలలో శు క్రవారం ఆ పాఠశాల విద్యార్థినీలకు అన్నదాన కార్య క్రమం నిర్వహించారు. వేముల పంచాయితీ పరిధి లోని బచ్చయ్యగారి పల్లెకు చెందిన మాజీ సర్పంచు చల్లా వెంకట య్య ప్రధమ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన కుమారుడు చల్లా వెంకట నారాయణ, కోడలు ఎంపీపీ చల్లా గంగాదేవి, చిన్నకుమారుడు శ్రీనివాసులల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనరు నాగేళ్ల సాంబశివారెడ్డి, జెడ్పీటీసీ కె వెంకటబయపురెడ్డి, సర్పంచు నాగప్ప తదితరులు పాల్గొన్నారు.

షరీఫ్ కుటుంబాన్ని ఆదుకుంటాం: ఎమ్మెల్సీ

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల నియోజకవర్గం చక్రాయపేట మండల కేంద్రంలో నివాసముంటున్న షరీఫ్ కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి స్పష్టంచేశారు. ఇటీవల కడప నగరం సమీపంలోని గువ్వలచెరువు ఘాట్ నందు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన షరీఫ్ కుటుం బాన్ని శుక్రవారం ఆయన చక్రాయపేటలో పరామ ర్శించారు. ఈ సందర్భంగా రూ. 50వేల ఆర్థికసా యాన్ని బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం షరీఫ్ కుటుంబ సభ్యులకు అండగా ఉండటంతో పాటు ఆయన కుటుంబానికి ప్రభుత్వపరంగా ఆదుకునేకుందుకు కృషి చేస్తానని ఆయన భరోసా ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ ప్రమాద బాధితులకు ఎన్డీయే ప్రభుత్వం ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు.

మొక్కలు నాటిన రామగోపాల్‌రెడ్డి: వేంపల్లి పట్టణంలో నూతనం గా నిర్మించిన ఉర్దూ జూనియర్ కళాశాల ఆవారణం లో పర్యావరణ సంరక్షణ భాగంగా శుక్రవారం ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి మొక్కల

ను నాటారు. అనంతరం విద్యార్థిని విద్యార్థుల కు బ్యాగులు మరియు ప్రశంసా పత్రాలను అందజేయడం జరిగింది. ఆ తర్వాత ఆయన పరిశుభ్రత-పచ్చదం గురించి వివరించారు.

క్రీడాకారులను ప్రోత్సహించడమే ధ్యేయం: ఎమ్మెల్సీ : క్రీడాకారులను ప్రోత్సహించడమే తమ ధ్యేయమని ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామ గోపా ల్‌రెడ్డి పేర్కొన్నారు. పులివెందుల నియోజక వర్గం చక్రాయ పేట మండలం ఎస్‌జిఎఫ్‌స్టేట్ సెలెక్షన్స్ అండర్ 19 బాయ్స్ గర్ల్స్ స్పోర్ట్స్ ను శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారు లకు ఎల్లవేళలా తమ వంతు ప్రోత్సాహం ఉం టుందన్నారు. అలాగే ఏవైనా సమస్యలు ఉంటే వాటిని తమ దృష్టికి తెస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీనిచ్చారు. రాష్ట్రస్థాయి నుంచి జాతీయస్థాయి వరకు పోరాడాలని ఆయన పిలుపు నిచ్చారు. అనంతరం ప్రత్యేకంగా బాస్కెట్ బాల్ తో బాల్ గేమ్స్ ను కూడా ఆయన ప్రారంభించారు.

ముస్లింల ఆస్తులను కాజేయాలనే వక్ఫ్ సవరణ బిల్లు

విశాలాంధ్ర- రాయచోటి టౌన్: కేంద్ర ప్రభుత్వం తీసు కొచ్చిన వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ సహారా వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో నిన్నటి దినం నుండి ఠాన సర్కిల్ వద్ద ఉన్న జామియా మసీదు ఎదురుగా టెంట్ ఏర్పాటుచేసి పట్టణ ప్రజల ద్వారా ఆగస్టు 8వ తేదీన కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ క్యూఆర్ కోడ్ ఏర్పాటు చేసి దాని ద్వారా జాయింట్ పార్లమెంటరీ కమిటీకి ఫిర్యాదులు అందిస్తున్న విషయం అందరికి విదితమే. వారు చేస్తున్న నిరసన కార్యక్రమానికి మద్దతు తెలిపారు. అన్నమయ్య జిల్లా వైఎస్సార్ సీపీ మైనార్టీ అధ్యక్షులు బేపారి మహ్మద్ ఖాన్, వైస్ చైర్మన్ ఫయాజుర్ రహ్మాన్, కౌన్సలర్లు అన్నా సలీం, ఫయాజ్ అహ్మద్, షబ్బీర్ అహ్మద్, జాకీర్ తో పాటు పట్టణ అధ్యక్షుడు రియాజు రెహ్మాన్, బేపారి జబి బుల్లాఖాన్ తదితరులు. తమ సెల్ ఫోన్ లతో క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి దాని ద్వారా జాయింట్ పార్లమెంటరీ కమిటీకి ఫిర్యాదు చేయడం జరిగింది. ముస్లింల మనోభావాలు దెబ్బ తినకుండా ఉన్న చట్టాలను అమలు చేయాలని లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు.

విద్యుత్ సరఫరా నిలిపివేత

విశాలాంధ్ర - జమ్మలమడుగు : జమ్మల మడుగు పట్టణం మరియు మండలంలో శని వారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు నాలుగు గంటల పాటు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు జమ్మల మడుగు విద్యుత్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.రాజగోపాల్, జమ్మలమడుగు అర్బన్ విద్యుత్ శాఖ ఏ.ఈ డి.రాజాబాబు ఒక ప్రకటనలో తెలిపారు. మరమ్మతులు కారణం గా విద్యుత్ అంతరాయం కలుగుతుందని వ్యాపారస్తులు, రైతులు, పారిశ్రామికవేత్తలు మరియు ప్రజలు సహకరించాలని కోరారు.

తాగునీటి సమస్య పరిష్కారం

విశాలాంధ్ర వార్తకు స్పందన

విశాలాంధ్ర-కలసపాడు : మండల కేంద్రమైన కలసపాడులోని వినాయక నగర్ లో వున్న త్రాగునీరు సమస్యను అదికారులు స్పందించి మోటారుకు మరమ్మతులు చేసి శుక్రవారం ఉద యం బిగించారు. ఈనెల 11వ తేదీన విశాలాంధ్ర దినపత్రికలో త్రాగునీటి సమస్యను పరిష్కరించండి అనే వార్త ప్రచురితమైనది. ఈ వార్తకు స్పందిదిన అదికారులు మోటారు కు మరమ్మతులు చేసి బిగించారు.

తులసిరెడ్డికి ఘన సన్మానం

విశాలాంధ్ర-వేంపల్లి: ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ముఖ్య అధికార ప్రతినిధి గా నియమించబడిన సందర్భంగా తులసి రెడ్డి ని వేంపల్లి కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ సుబ్రమణ్యం మాట్లాడు తూ తులసి రెడ్డి నిరంతరం ప్రజా సమస్యలపై స్పందిస్తూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాల ను ఎత్తి చూపుతూ అనునిత్యం ప్రజలకు, పార్టీ శ్రేణులకు అందుబాటులో వుంటారన్నారు. పీసీసీ చీఫ్ షర్మిలా రెడ్డి నేతృత్వంలో తులసి రెడ్డి మార్గదర్శకత్వంలో జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని చెప్పారు. రాబోవు ఎన్నికల్లో అటు కేంద్రం లో, ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం లక్ష్యంగా అందరం కలిసికట్టుగా కృషి చేద్దామని తులసి రెడ్డి పిలుపునిచ్చారు. సన్మాన కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సుబ్రమణ్యం, రామకృష్ణ, అమర్ నాథ్ రెడ్డి, ఉత్తన్న, బాళం సుబ్బరాయుడు, వెంకటేష్, నాగరాజు, వేమయ్య, ఆరిసెర్ల సుబ్బరాయుడు, రవి, మహబూబ్ భాషా, మధార్ పాల్గొన్నారు.

తులసిరెడ్డిని కలిసిన కాంట్రాక్టు స్టాఫ్ నర్సులు: 10- 15 ఏళ్లుగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో కాంట్రాక్టు స్టాఫ్ నర్సులు గా పనిచేస్తున్న తమను ప్రభుత్వం క్రమబద్దీకరణ చేయడం లేదని, తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు పోయి పరిష్కరించాలని, జీవో 115 ను రద్దు చేయాలని వేంపల్లి లో తులసి రెడ్డి వినతిపత్రం సమర్పించారు. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు తాను కృషి చేస్తానని ఆయన హామీనిచ్చారు. ఈ కార్యక్రమం లో కమాల్ బీ, వీరేష్, లక్ష్మి, సావిత్రి, ప్రసాద్ పాల్గొన్నారు.

కబ్జాదారుల నుండి మా భూమిని విడిపించండి

కలెక్టర్ గారూ.. మాకు న్యాయం చేయండి

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: జమ్మలమడుగు మండలం, గండికోట కొట్టాలపల్లె గ్రామంలో రోటి కాడి రామకృష్ణ, ఆయన భార్య జయలక్ష్మికి చెందిన భూమిని కబ్జాదారులు ఆక్రమిం చుకున్నారని మా భూమి మాకు ఇప్పించాలని జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోవాలని వారు కోరారు. కొట్టాలపల్లె గ్రామంలో గత 30సంవత్సరాల నుండి నివాసం ఉంటున్నామని తెలిపారు. గత 12సంవత్స రాలుగా గండికోట గ్రామ పొలం కొట్టాలపల్లె మజరా లోని సర్వే నెంబర్ 579 నందు 5ఎకరాల 41సెంట్ల భూమిని సాగు చేసుకొని వ్యవసాయం చేస్తున్నానని తెలిపారు. 2018లో అప్పటి తహసీల్దార్, కలెక్టర్ గారి ఆదేశాల మేరకు నా భూమిని పరిశీలించి నా యొ క్క భూమిని సబ్ డివిజన్ కింద ఏర్పాటుచేసి భూమిని కేటాయించాలన్నారు. గత 6నెలలుగా అనా రోగ్య కారణా ల వల్ల కర్నూలు ఆసుపత్రిలో కిడ్ని ఆపరేషన్ చేయించుకొని అక్కడి నుండి ప్రొద్దుటూరుకు రావడం జరిగిందన్నా రు. ఈ క్రమం లో మాకు సంబంధిం చిన 5ఎకరాల 41సెంట్లు భూమిని ఆర్. పెద్దయ్య, ఆర్. చలపతి అనే వ్యక్తులు దౌర్జన్యంగా నా భూమిని ఆక్రమించుకొని భూమి వద్దకు వస్తే చంపుతామని బెదిరిస్తున్నారని ఆరోపిం చారు. జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులు మా భూమిని మాకు దౌర్జన్యకారుల నుండి విడిపించాలని లేని పక్షంలో మాకు ఆత్మహత్య శరణ్యం అని పేర్కొన్నారు.

శివాలయం జీర్ణోద్ధరణ పనులకు శ్రీకారం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మండల పరిధి లోని వైకోడూరు గ్రామంలో శిథిలావస్థకు చేరుకున్న శివాలయాన్ని పునర్నిర్మించేందుకు వీలుగా శుక్రవారం జీర్ణోద్ధరణ పనులకు శ్రీకారం జరిగింది. సత్య సాయి జిల్లా గోరంట్ల నుండి వచ్చిన ప్రత్యేక పూజల పండితుల మంత్రోచ్ఛరణల మధ్య కార్యక్రమం ప్రారంభమైంది. ఇందుకు స్థానిక పండితులు గోపాలయ్య సహకరించడం గమనార్హం. ఈ పూజలు నేడు కూడా కొనసాగనున్నాయి. ఈ సందర్భంగా పండితులు గ్రామస్తులచే సంకల్పం గావించారు. ఎంతో విశిష్టత కలిగిన ఈ దేవాలయంలోని శివలింగానికి పగుళ్లు రావడం, ఆలయం కూడా శిథిలావస్థకు చేరుకోవ డంతో శివాలయ పునర్నిర్మాణానికి శ్రీకారం జరిగింది. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మల్లు గోపాల్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ కొత్తపు వాసుదేవరెడ్డి, మండల పరిషత్ ఉపాధ్య క్షులు మల్లు మోహన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ ఎస్.శివారెడ్డి, ప్రముఖ వ్యాపారవేత్త మల్లు మురళీధర్‌రెడ్డి, గ్రామానికి చెందిన రంగారెడ్డి, కొత్తపు రామ మోహన్‌రెడ్డి, రామిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, రామిరెడ్డి గోపాల్ రెడ్డి, కలమకుంట్ల శివశంకర్‌రెడ్డి, బంకా నరసింహారెడ్డి, దాసరి రామచంద్రారెడ్డి, దాసరి ఎల్లారెడ్డి, సిరిగి రెడ్డి మల్లేశ్వర్‌రెడ్డి, సిరిగిరెడ్డి అంకిరెడ్డి, మల్లు కేశవరెడ్డి, సిరిపిరెడ్డి విశ్వనాథరెడ్డి, వడ్డెర కొండయ్య పాల్గొన్నారు.

ఘనంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు

విశాలాంధ్ర – మైదుకూరు : మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలోని నంద్యాల రోడ్డులో మొట్టమొదటిసారిగా మాదన్న వీధిలో రాయల్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారీ బడ్జెట్ తో వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. 12వ వార్షికోత్సవం సందర్భంగా వినాయకుని మండపం భారీ సెట్టింగులతో ఏర్పాటు చేశారు.రాయల్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 7వ తేదీ నుండి ప్రతిరోజు భక్తులు వినాయక స్వామివారిని దర్శించుకుని కాయ కప్పురాలు సమర్పించి తీర్థ ప్రసాదాలుతీసుకున్నారు. లడ్డు వేలం పాటలో 95000 వేల రూపాయలకు కొమ్మూరి అంజన ప్రసాద్ సొంతం చేసుకున్నారు. 16వ తేదీ సోమవారం నిమజ్జన కార్యక్రమంలో భాగంగా నెల్లూరు గోవర్ధన్ కోలాటం మరియు కేరళ డ్రమ్స్ లతో బాణా సంచాలతో ఊరేగింపు జరగబోతుంది. ఇంత భారీగా చేస్తున్నటువంటి రాయల్ ఫ్రెండ్స్ ఉత్సవ కమిటీ సభ్యులు ముద్దం ఓబులేసు, బి.పి.సుబ్బరాజు, బి.టి.వెంకట సుబ్బయ్య, ఏ ప్రసాదు, నిర్వహించడం జరిగింది.

పాలేటి గంగమ్మతల్లి యాత్ర

విశాలాంధ్ర – ముద్దనూరు : మండలం లోని యాదవ సోదరులందరూ శుక్రవారం జమ్మలమడుగు రోడ్డులోని గంగమ్మ దేవాలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి మేళ తాళాలు,బొల్లావులతో పుర వీధుల వెంట నాలుగు రోడ్ల కూడలి వరకు ఊరేగింపుగా వెళ్లి అక్కడి నుంచి ప్రకాశం జిల్లాలోని ఎర్రగడ్డ పాటి గంగమ్మ దేవాలయం వద్ద 3 రోజుల జాతరకు బయలుదేరి వెళ్లారు. మొదటి రోజు పొంగు పాలు, రెండవ రోజు గంగమ్మ కథ ,మూడో రోజు గంగమ్మ యాటలు ఉంటాయని, ప్రజలందరూ పాడి పంటలు,పశుగ్రాసం, వర్షాల తో సంతోషంగా ఉండాలని ప్రత్యేక పూజలు చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిట్టి బోయిన ఓబు లేసు, గిరిబోయిన సీనయ్య కంచుకట్ల నారాయణ, దుగ్గ బోయిన ఈశ్వరయ్య రాచకుంట సత్యం, రాచకుంట బాల రాజు, చింతాటి రామసుబ్బయ్య గిరిబోయిన పుల్లయ్య చింతాటి సుధాకర్ రాచకుంట రాజా పంగా సురేష్ పాల్గొన్నారు.

ఆయాల వేతనాలు చెల్లించాలి

– డీఈఓ కార్యాలయం ఎదుట ధర్నా

విశాలాంధ్ర-రాయచోటి : అన్నమయ్య జిల్లా పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఆయాలకు ఏడు నెలలుగా వేతనాలు చెల్లించకపోవడంతో వారి కుటుంబాలు అర్ధాలతో అలమటిస్తున్నాయని వెంటనే జీతాలు చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దిగాళ్ళ శ్రీనివాసులు ఆధ్వర్యంలో శుక్రవారం డీఈఓ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఆయాలకు కేవలం ఆరు వేల రూపాయలు ఇస్తున్నారని అది కూడా ఏడు నెలలుగా జీతాలు ఇవ్వక పోవడంతో వారు అనేక ఇబ్బందులు పడుతున్నారని, అధికారులు తక్షణమే స్పందించి పెండింగ్ లో ఉన్న వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. పెరిగిన నిత్యావసర సరుకుల ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచి, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. శానిటేషన్ పరికరా లు ప్రభుత్వమే సరఫరా చేయాలని, చిరుద్యోగులపై రాజకీయ వేధింపులు మాను కోవాలి కోరారు. ప్రభుత్వ పాఠశాలల ఆయాల వర్కర్స్ యూనియన్ నాయకులు నర్సింహులు, వేణు గోపాల్ రెడ్డి, యశోదమ్మ మాట్లాడుతూ ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని, సంవత్సరానికి రెండు జతల యూనిఫాం ఇవ్వాలని, శానిటేషన్ కార్మికులను 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని, ఈపీఎఫ్, ఈయస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యశోదమ్మ, శ్రీలక్ష్మి, వెంకటరత్నమ్మ, భారతి,విమల, నీరజా, లక్ష్మీదేవి, శంకరా, సుజాత, సంధ్యా,ధరమ్మ, ఇంద్రాణి,అనీమ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ అధికారులకు ప్రకృతి వ్యవసాయంపై శిక్షణ

విశాలాంధ్ర-రాయచోటి : అన్నమయ్య జిల్లా రాయచోటిలో శుక్రవారం ప్రకృతి వ్యవసాయంపై వ్యవసాయ శాఖ అధికారులకు అందరికీ శిక్షణ కార్యక్రమము అలాగే క్షేత్ర పరిశీలన నిర్వహించారు.. ప్రకృతి వ్యవసాయం పద్ధతులను వివరించి అలాగే శిక్షణ కార్యక్రమంలో అధికారులకు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది సమన్వయంతో పని చేయాలని, ప్రకృతి వ్యవసాయంలో తయారుచేసే వివిధ రకాల ద్రావణాలు, ఘన, ద్రవ, బీజమృతలను తయారు చేసి అలాగే పీఎండీఎస్, ఎటిఎం, గ్రేడ్ మోడల్స్‌ను సందర్శించి తెలియజేయడం జరిగింది. అలాగే ప్రకృతి వ్యవసాయం చేసే రైతులతో వ్యవసాయ అధికారులు చర్చించి విధానాలను తెలుసుకున్నారు . ప్రకృతి వ్యవసాయం వలన మంచి ఆరోగ్యం, ఆహారం, మంచి లాభాలు రైతులు పొందవచ్చని తెలియచేశారు. ఈ కార్యక్రమం లోడిపిఎం ఎస్.వి.ప్రవీణ్ కుమార్, జిల్లా లోని ఏడీఏలు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నియోజకవర్గ స్థాయికి ఎంపికైన క్రీడాకారులు

విశాలాంధ్ర-రామాపురం: మండల స్థాయి ఎస్‌జిఎఫ్ క్రీడలలో 12 13 తేదీలలో జిల్లా పరిషత్ వున్నత పాఠశాల నీలకంఠ రావు పేట నందు అండర్ 14 మరియు 17 కేటగిరీలలో బాలుర మరియు బాలికలకు కబడ్డీ, వాలీ బాల్ నందు పోటీలు నిర్వహించడం జరిగిందని వీరిలో నియోజకవర్గ స్థాయికి ఎంపికైన క్రీడలను ఎంపిక చేసామని పేట జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యా యులు సుజాత పిడి నరేంద్ర కుమార్ రెడ్డి తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ. అండర్ 17 వాలీబాల్ నందు డాక్టర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థులు విన్నర్లుగా. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొండవాండ్లపల్లి విద్యార్థులు రన్నర్ గా నిలిచారు. అండర్ 14 నందు నీలకంఠ రావు పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (ఉర్దూ) విద్యార్థులు విన్నర్ గా , నీలకంఠరావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (తెలుగు) విద్యార్థులు రన్నర్ గా నిలిచారు. కబడ్డీలో అండర్ 14 మరియు అండర్ 17 బాలికల కేటగిరిలో కస్తూర్బా బాలికల పాఠశాల విద్యార్థు లు విన్నర్స్ గా నిలిచింది. .కబడ్డీ లో అండర్ 14 మరియు అండర్ 17 బాలుర విభాగంలో డాక్టర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థు లు విన్నర్ గా నిలిచారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపా ధ్యాయులు సుజాతమ్మ , ముహమ్మద్ హిలాల్ , పిడిలు నరేంద్ర కుమార్ రెడ్డి , రెడ్డయ్య , ఆంజనేయులు , జాహిద్ అలీ ,కోచ్ మణికంఠ. విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

అన్నమాచార్య యూనివర్సిటీలో ముగిసిన వర్క్ షాప్

విశాలాంధ్ర -రాజంపేట: రాజంపేట అన్నమాచార్య యూనివర్సిటీలో ఈసిఈ విభాగం ఆధ్వర్యంలో గత వారం రోజుల నుండి బిటెక్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు పీసీబీ (ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డు) అండ్ (ప్రోటో టైప్ డెవలప్మెంట్ అనే అంశంపై శిక్షణ తరగతులు నిర్వహిం చడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బి వెంకట సుమంత్, మేనేజింగ్ డైరెక్టర్, ఎస్.వి టెక్నాలజీస్, హైదరాబాదు వారు పాల్గొని విద్యార్థులకు శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ శిక్షణలో వారు అధునాతన మైనటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలు తయారు చేయు విధానం మరియు ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డ్స్ అనే టెక్నాల జీపై శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పీసీబీ రంగంలో భవిష్యత్తులో రాణించడా నికి కావాల్సినటువంటి హ్యాండ్స్ ఆన్ శిక్షణ పొందారు. జాబ్ ప్రొఫైల్స్ ఇన్ పీసీబీ డిజైన్ మరియు మోడ్రన్ టూల్స్ కెరియర్ అప్రోచ్ ల ప్రయోజ నాలు గురించి క్లుప్తంగా వివరిం చారు. ఈ శిక్షణా కార్యక్రమంలో సాఫ్ట్ వేర్ సాధనాలను ఉపయోగించి సర్క్యూట్ డిజైన్ మరియు ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డ్ ఫ్యాబ్రికేషన్ ను ఎలా రూపొం దించాలో విద్యార్థులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్ర మంలో కళాశాల వైస్ చైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ఎంవి నారాయణ, ఈసీఈ విభాగాధిపతి, ప్రోగ్రామ్ కన్వీనర్ డాక్టర్ సిహెచ్ నాగరాజు, టెక్నికల్ కో-ఆర్డినేటర్స్ డాక్టర్ జి తిరుమలయ్య, ఎం హనుమంత, కార్యక్రమ కో-ఆర్డినేటర్ బి ఉమాకాంత్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కోడిపందెం రాయుళ్లు అరెస్ట్

విశాలాంధ్ర-గాలివీడు: మండలపరిధి తలముడిపి,కొర్లకుంట గ్రామాల శివారులో కోడిపందె స్థావరంపై ఎస్సై రామకృష్ణ తన సిబ్బందితో దాడిచేసి 19 మంది కోడిపందే రాయుళ్లను అరెస్ట్ చేసి,1లక్ష 5 ఐదువేలు నగదు,2 కోడిపుంజులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలో పేకాట, కోడి పందేలు, ఇసుక,మట్టి తరలింపుపై ప్రత్యేక నిఘా ఉంచామన్నారు.అసాంఘిక కార్య కలాపాలకు పాల్పడిన వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. గ్రామాల్లో ఎక్కడైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే సచివాలయం మహిళా పోలీసులు తమదృష్టికి తేవాలన్నారు.

ఆప్ నేతల సంబరాలు

విశాలాంధ్ర-వేంపల్లి: ఆమ్‌ఆద్మీపార్టీ అధినేత, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద కేజ్రీవాల్‌కు బెయిల్ రావడం పట్ల వేంపల్లె ఆ పార్టీ నాయకులు శుక్రవారం సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా రహమతుల్లా మాట్లాడుతూ ఏ తప్పు చేయకుండా ఢిల్లీ ప్రజలకు సుపరిపాలన అందిస్తున్న అరవింద్ కేజ్రీవాల్ గారి పై కేంద్రం ఆడుతున్న చదరంగమే ఈలిక్కర్ స్కామ్ అని కేంద్ర దర్యాప్తుసంస్థలపై రహమతుల్లా మండిపడ్డారు సరిగ్గా ఎన్నికల సమయంలో మనం ఓడిపోతామని గ్రహించిన కేంద్రబిజెపి పార్టీ పెద్దలు ఎన్నికలకు ముందు తప్పుడు కేసులు భరాయించి అక్రమ అరెస్టులు చేశారని అయినప్పటికీ ఒక భగత్ సింగ్ ల దేశ ప్రజల కోసం జైలు శిక్షణ సైతం అనుభవించేందుకు సిద్దమైన ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత శ్రీ అరవింద్ కేజ్రీవాల్ గారికి ఈరోజు సుప్రీంకోర్టు బెలు మంజూరు చేయడం హర్షనియమని రహంతుల్లా సంతోషంవ్యక్తం చేశారు తమ కార్యకర్తలతో కలిసి మిఠాయి పంచుకున్నారు. ఈ ఈ కార్యక్రమంలో పిరు భాష అహమద్.వల్లి. తదితరులు పాలొగొన్నారు.

మామిడి నారాయణమ్మకి శ్రద్ధాంజలి

విశాలాంధ్ర- అట్లూరు: శుక్ర వారం నాడు అట్లూరు మం డలం సోమశిల ముం పు గ్రామమైన చెన్నేపల్లి ,రంగంపల్లి గ్రామానికి చెందిన బద్వేల్ ఐటిఐ కరస్పాండెంట్ మామిడి శ్రీనివాసులు రెడ్డి మాతృమూర్తి మామిడి నారాయణమ్మ దిశ దినకర్మ కార్యక్రమం కడప నగరం వై జంక్షన్ , గురుకుల పాఠశాల ఎదురుగా అపార్ట్మెంట్లో లో ని నివాస గృహంలో వారి చిత్రపటానికి పూలమాల సమర్పించి తన ప్రగాఢ సాను భూతిని తెలియజేసిన కడప శాసనసభ్యులు మాధవి రెడ్డి, తెలుగుదేశం పార్టీజిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు రెడ్డి, బద్వేల్ నియోజక వర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ప్రముఖ క్లాస్ వన్ స్పెషలైజేషన్ రైల్వే కాంట్రాక్టర్ మంచూరు.సూర్యనారాయణ రెడ్డి. ఈ కార్యక్రమంలో రైల్వే కాంట్రాక్టర్ అరవ శ్రీనివాసులు రెడ్డి, ఎంపీపీ ఇంచార్జ్ పోతిరెడ్డి రెడ్డయ్య, నరసింహారెడ్డి, ఎల్లారెడ్డి, పొత్త పి.నరసింహ, ఈశ్వర్ రెడ్డి, కాసల ఐవారయ్య, బంధుమిత్రులు పాల్గొన్నారు.

నాల్గో రోజుకు చేరిన రిలే దీక్షలు..

విశాలాంధ్ర -కడప : రాష్ట్రవ్యాప్తం గా కాంట్రాక్ట్ నర్సింగ్ వ్యవస్థను ఇబ్బంది పెట్టాలా ఉన్న 115 జీవోను రద్దు చేయాలని ఎన్ ఎస్ సి జిల్లా అధ్యక్షురాలు బి. విజయశ్రీ, వైస్ ప్రెసిడెంట్ ఎన్. హేమలత, ప్రధాన కార్యదర్శి జి. కమల్ బి డిమాండ్ చేశారు. కడప రిమ్స్ ఆవరణలో ఈనెల 10న నర్సస్ స్ట్రగుల్ కమిటీ (ఎన్ఎస్ సి) ఆధ్వర్యంలో చేపడుతున్న రిలే దీక్షలు శుక్రవారం నాలుగో రోజుకు చేరాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 14 సంవత్సరాలుగా రెగ్యులర్ నోటిఫికేషన్ ప్రకటించలేదన్నారు. జీవో 115 ప్రకారం రెగ్యులర్ ఏఎన్ఎం లను రెగ్యులర్ స్టాఫ్ నర్సులుగా కాంట్రాక్ట్ ఏఎన్ఎం లను కాంట్రాక్ట్ స్టాఫ్ నర్సులుగా పదోన్నతి కల్పిస్తూ ఖాళీ స్టాఫ్ నర్స్ ల ఉద్యోగాలను భర్తీ చేస్తున్నారన్నారు. ప్రస్తుతం పని చేస్తున్న కాంట్రాక్ట్ స్టాఫ్ నర్స్ లను తక్షణమే రెగ్యులరైజ్ చేయాలన్నారు. ఈనెల 13వ తేదీ నుంచి 10వ తేదీ వరకు అత్యవసర విధులు మినహాయించి ఓపి, సాధారణ వార్డు విధులు బహిష్కరిస్తామని తెలిపారు. ఈనెల 17న రెండు గంటల పాటు అత్యవసర విధులను బహిష్కరిస్తామన్నారు .18న రాష్ట్రవ్యాప్తంగా నిరవధిక దీక్షలలో పాల్గొంటామన్నారు. ఈ కార్యక్రమంలో రిమ్స్ స్ట్రగుల్ కమిటీ స్టాఫ్ నర్సులు తదితరులు పాల్గొన్నారు.

..స్ఫూర్తిదాయకం

(మొదటి పేజీ తరువాయి) మాట్లాడుతూ దివ్యాంగులు ఎంతోమంది ప్రతిభను కలిగి ఉన్నారని అలాంటి వారిని ప్రభుత్వపరంగా ప్రోత్సహించాలని ఆమె కోరగా స్పందించిన కలెక్టర్ దివ్యాంగుల ప్రతిభ పాటవాలను తెలికి తీసేందుకు ఒక కార్యక్రమాన్ని రూపొందించి నిర్వహించేందుకు వెంకట్ ఫౌండేషన్‌కు అప్పగిస్తామని తెలిపారు. జిల్లాలోని భవిత కేంద్రాలలో దివ్యాంగుల పిల్లలకు విశాలాక్షి ద్వారా శిక్షణ ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ పరంగా వారికి రావలసిన ప్రతి సంక్షేమం వచ్చేందుకు కృషి చేస్తామ న్నారు. ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి మాట్లాడు తూ కామిశెట్టి వెంకట్ తనకు 10సంవత్సరాలుగా తెలుసని, వెంకట్ విజయం వెనుక తన తల్లితండ్రుల కృషి ఉందన్నారు. తన ప్రతిభ పాటవాలతో రాష్ట్రపతి అవార్డును అందుకున్నారన్నారు. ఇటీవలే ప్రధానమంత్రిని కలిసి ఆయన ఆశీస్సులు అందుకోవడం ప్రశంసనీయం అన్నారు. ఇలాంటి దివ్యాంగులకు ప్రభుత్వం ద్వారా మేలు జరిగేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని భవిత కేంద్రాల నుండి దివ్యాంగుల పిల్లలు, ఉపాధ్యాయులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

గొప్ప మేధావి ఏచూరి

విశాలాంధ్ర-మదనపల్లె : సిపిఎం అఖిల భారత ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి గొప్ప మేధావి అని ఆ పార్టీ అన్నమయ్య జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు అన్నారు. ఆయన మరణం వామపక్ష ఉద్యమానికే కాకుండా దేశానికే తీరని లోటన్నారు. శుక్రవారం సిపిఎం మదనపల్లి కమిటీ అధ్వర్యంలో ఏచూరి సంతాప సభను స్థానిక మార్కెట్ యార్డు వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుల్పించారు. సమావేశంలో ఏచూరి మృతికి సంతాపాన్ని ప్రకటిస్తూ రెండు నిముషాలు మౌనం పాటించారు. . ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు ప్రభాకర్ రెడ్డి, నాగరాజు, వెంకటేశ్వర, రెడ్డిప్రసాద్, ఐటీయూసీ నాయకులు కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఇష్టారాజ్యం కథనంపై

ఆ అధికారి ఆగ్రహం

చార్జిమెమోలు ఇస్తామని సిబ్బందికి హెచ్చరిక- ఆందోళనలో ఉద్యోగులు

రిమ్స్ పరిపాలన విభాగంలో
ఇష్టారాజ్యం
పరిపాలన విభాగం అధికారికి నచ్చితే సీటు కేటాయింపు

విశాలాంధ్ర - కడప : ఆ అధికారికి నచ్చితేనే ఆ కీలక సీటు కేటాయింపు అనే అంశంపై "రిమ్స్ పరిపాలన విభాగంలో ఇష్టారాజ్యం" అనే కథనం విశాలాంధ్రలో గురు వారం ప్రచురితం కావడంతో అక్కడి అధికారి పరిపాలన విభాగంలో ఉద్యోగులుగా పనిచేసే సిబ్బందిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ చార్జి మెమోలు ఇస్తామని హెచ్చరించినట్లు సమాచారం. పరిపాలన విభాగంలో జరిగే విషయాలు పత్రికలకు ఎలా చేరుతాయి అందుకు మీరే కారణం ఉన్నట్లుగా వారిపై చిర్రుబుర్రు మంటూ చార్జి మెమోలు ఇస్తామని హెచ్చరించడంతో వారిలో ఆందోళన వ్యక్తం అవుతుం ది. పరిపాలన విభాగంలో కానీ మరోచోట కానీ ఏమైనా ఆరోపణలు వస్తే వాటిని చక్కదిద్దుకునే ప్రయత్నం చేయాలి కానీ అది ఎలా బయటికి పొక్కిం దంటూ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేయడం వారిని ఆందోళనకు గురి చేస్తోంది.రిమ్స్ పరి పాలన విభాగంలో సీని యర్ అసిస్టెంట్ గా పని చేసే ఒకరు పదోన్నతి పై ఆఫీస్ సూపరింటెండెంట్ గా తిరుపతికి బదిలీ అయ్యారు. ఆ స్థానంలో నియమిం చేందుకు అక్కడ ఇద్దరు సూపర్ సీనియర్ అసిస్టెంట్లు ఉన్నప్పటికీ ఆ అధికారి నచ్చిన వారికి ఆ సీటు కేటాయించారన్న ఆరోపణలపై విశాలాంధ్రలో కథనం రావడం జరిగింది.దీనిపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం.

... విజయవంతం చేయండి

(మొదటి పేజీ తరువాయి) సమన్వయంగా నిర్వ హించాలని అధికారులకు సూచించారు. ఈ కార్య క్రమంలో భాగంగా పరిసరాల పరిశుభ్రత పై మానవహారాలు, స్వచ్ఛతా పరుగు,ర్యాలీ, మారథాన్ రన్, వర్క్ షాపులు, మొదలగు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు, బహిరంగ స్థలాలలో స్వచ్ఛత ప్రతిజ్ఞ పాటించి శ్రమదానం నిర్వహించి పరిసరాలను పరిశుభ్రం చేయాలన్నారు. ప్రజా ప్రతినిధులను, ప్రముఖులను భాగస్వాములను చేస్తూ స్వచ్ఛతా హి సేవ పై అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. అలాగే సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా పారిశుద్ధ్యంపై అవగాహన కల్పించాలని అన్నారు. తాగునీటి వనరుల క్లోరినేషన్, ఉద్యాన వనాలు- పర్యాటక కేంద్రాల సుందరీకరణ తదితర పనులు చేపట్టాలని చెప్పారు. మిషన్ లైఫ్ క్యాంపెయిన్లో భాగంగా సేవ్ ఎనర్జీ, సేవ్ వాటర్, సింగిల్ యూజ్ ప్లాస్టిక్, ఆహార అలవాట్లు,ఆరోగ్యం, ఈ వేస్ట్ ల పై అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు,చెత్త కుప్పలు, బోరు బావుల చుట్టుపక్కల మొదలగు ప్రదేశాల్లో మెగా శుభ్రత డ్రైవ్లు నిర్వహించాలన్నారు. ఎంపీడీవోలు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈలు, విస్తరణాధికారులు, సంబంధిత అధికారులు, గ్రామ స్థాయి సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. స్వచ్ఛతా హి సేవ నిర్వహణలో ప్రజలు, విద్యార్థుల భాగస్వామ్యం ఉండాలన్నారు. సఫాయి మిత్రా సురక్ష కింద సఫాయి కర్మచారులకు సేఫ్టీ పరికరాలు అందించడం, ఆరోగ్య సదస్సులు నిర్వహించడం వంటి కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అన్ని గ్రామాల్లో పెద్ద ఎత్తున తల్లి పేరున (ఏక్ పేడ్ మాకే నామ్)మొక్కలు నాటే కార్యక్రమం, శ్రమదానం ద్వారా చెరువులు, కుంటల కాలువల వద్ద వ్యర్థపదార్థాలు తొలగింపు వంటి కార్యక్రమాలను నిర్వహించాలని తెలిపారు. సంపూర్ణ స్వచ్ఛత కార్యక్రమం కింద అన్ని మున్సిపాల్టీల్లో, అన్ని గ్రామ పంచాయతీల్లో శ్రమదానం కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా, స్వయం సహాయక సంఘాలు, ఎన్జీవోలను భాగస్వాములను చేసుకొని కార్యక్రమాలు ర్యాలీలు నిర్వహించాలన్నారు. మండల పరిషత్ అధికారులు, పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులను, ఇతర శాఖ అధికారులను సమన్వయం చేసుకుంటూ ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా స్వచ్ఛతాహి సేవ ప్రచార పోస్టర్లను జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో డ్వామా, డీఆర్డీయే, ఆర్డబ్ల్యూఎస్, పంచాయితీ, జిల్లా పరిషత్, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, డివిజన్ మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమ సూర్యుడికి అస్తమయం లేదు

విశాలాంధ్ర -రాజంపేట: ఉద్యమ సూర్యుడు అయిన సిపిఎం జాతీయ కార్యదర్శి సీతా రాం ఏచూరి కి అస్తమయం లేదని వామపక్ష నాయకులు పేర్కొన్నారు. శు క్రవారం సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో ఆర్ అండ్ బి అతిథి గృహం వద్ద సీతారాం ఏచూరి చిత్రపటానికి పూలమాలలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్వేల్ రవికుమార్, నంద్యాల శంకరమ్మ, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి.మహేష్ లు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే వామపక్ష భావాలు కలిగి అలుపెరగని ఉద్యమాలు చేసి ప్రజల హృదయాలలో చెదరని ముద్ర వేసుకున్న మహనీయుడు సీతారాం ఏచూరి అని కొనియాడారు. ఆయన బ్రతికున్నంత కాలం తన జీవితాన్ని ప్రజలకు అంకితం చేయడంతో పాటు తన మరణాన్ని కూడా సమాజ పరం చేశారని, తన భౌతిక కాయాన్ని ఇండియా మెడి కల్ సైన్సెస్ న్యూఢిల్లీ ఆసు పత్రి వైద్య విద్యార్థుల విజ్ఞాన పరీక్షల కోసం అవయవ దానం చేసిన త్యాగశీలి అని పేర్కొన్నారు. ఆయన అన్ని వర్గాల, వర్ణాల, ప్రాంతాల ప్రజలకు ఆదర్శనీయుడని.. ఆయనొక విప్లవ కెరటం అని కొనియాడారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అయిన ఈ సీతారాం ఏచూరి మృతి సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు తీరని లోటు అని తెలిపారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకొని ఆయన వేసిన బాటలో నడిచి, ఆయన కలలుగన్న సమసమాజ స్థాపన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి శివరామకృష్ణదేవరా, సిఐటియు నాయకులు రమణ, ప్రసాద్, ఓబయ్య, రాముడు, రవి మధు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాలో అంతరాయం

విశాలాంధ్ర-చెన్నూరు : చెన్నూరులో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉన్నట్లు ఏఈ రామలింగారెడ్డి తెలిపారు. శనివారం విద్యుత్ సబ్‌స్టేషన్లు మరియు 33 కెవి కడప నుండి చెన్నూరుకు వచ్చే లైన్లలో దెబ్బతిన్న టవర్లు మార్చి రిపేరు చేయుచున్న కారణంగా శనివారం ఉదయం 8 గంటల నుండి మధ్యా హ్నం 2.30గంటల వరకు చెన్నూరు మండ లం మరియు వల్లూరు మండలాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయుచున్నట్లు ఉన్నతాధికారు లు తెలిపారు. కాబట్టి ప్రజలు గమనించి సహకరించాలని కోరారు.

గుండెపోటులో వీఆర్ఓ మృతి

విశాలాంధ్ర- కొండాపురం: మండలంలోని సంకేపల్లి గ్రామ వీఆర్ఓగా బాధ్య తలు నిర్వర్తిస్తున్న పుల్ల య్య(45) గురువారం గుండెపోటుతో మృతి చెందారు. మృతుడు తాళ్ల ప్రొద్దుటూరు గ్రామ నివాసి, అక్కడే భార్య పిల్లలతో కలిసి ఉండేవాడు. అతని ఆకస్మిక మృతితో కుటుంబసభ్యులు శోక సముద్రంలో మునిగారు. మృతదేహాన్ని కొండాపురం తహసీల్దార్ మాధవ కృష్ణారెడ్డి, రాజేశ్వరమ్మ, ఆనందరావు, రెవెన్యూ సిబ్బంది నివాళులు అర్పించారు.

.. అండగా ఉంటుంది

(మొదటి పేజీ తరువాయి) బాలింతలు యవ్వన మహిళలు కచ్చితంగా ఏదైతే ప్రభుత్వం ఇస్తున్నటువంటి పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకున్నట్లయితే వారు గర్భవతి సమ యంలో ఆరోగ్యవంతమైన బిడ్డను జన్మనిచ్చేందుకు, ఎలాంటి జబ్బుల బారిన పడకుండా ఉండేందుకు పుట్టిన బిడ్డ కూడా ఆరోగ్యవంతమైన బిడ్డగా, డెలివరీ సమయంలో ఎటువంటి ఇబ్బంది కలగ కుండా ఉండేందుకు ఈ పోషకాహారం అన్న ది అత్యంత ప్రాధాన్యత ఉందని అన్నారు. ముఖ్యంగా మహిళలం దరూ కూడా ఉమెన్ ఎంపవర్మెంట్ అంటే కేవలం హోదా కాదని, కేవలం డబ్బు కాదని, రాజకీయం కాదని అన్నారు. ఉమెన్ ఎంపవర్మెంట్ అంటే ఆరోగ్యం కూడా అత్యంత ప్రాధాన్యతమైన అంశం అన్నారు. జిల్లాలో మహిళా ఉద్యోగులను ఒకచోట పిలిపించి అందరికీ కూడా అవగాహన చేస్తూ పోష్ యాక్ట్ పై కూడా అవగాహన కల్పించడం మహిళా కమిషన్ చర్యలు తీసుకుంటుందని అన్నారు..

..పనులకు శ్రీకారం

(మొదటి పేజీ తరువాయి) గాలేరు-నగరి సుజల స్రవంతి కాలువ నుండి మొగమూరు వంకకు నీటిని మళ్లించే పనులను వీరు ప్రారంభించారు. పనులు పూర్తయితే ఈ నీరు వంక నుండి పాపాగ్నిలోకి ప్రవేశించడం ద్వారా సమీప బోరుబావుల్లో నీటి మట్టం పెరుగుతుందని తద్వారా సాగులో ఉన్న పంటలకు నీరు సమృద్ధిగా లభించనుందని వారు వివరించారు. పరివాహక ప్రాంతాల గ్రామాల ప్రజలకు తాగునీటి సమస్య ఉండబోదని వారు గుర్తుచేశారు. వంకలు, చెరువులను నింపడమే తమ లక్ష్యమన్నారు. నీటి మళ్లింపు పనులకు తాము కోరిన వెంటనే అనుమతుల మంజూరుకు ఆదేశాలు జారీచేసినా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకు ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు.

డీఎంహెచ్ఓను తక్షణం సస్పెండ్ చేయాలి

ఏఐటియుసి ప్రతికూల వార్త కథనానికి వివరణ సమర్పణ

విశాలాంధ్ర -కడప : వైఎస్ఆర్ కడప జిల్లాలో 51 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు 30 అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో మొత్తం 1496 ఆశా కార్యకర్తలు విధులు నిర్వహిస్తున్నారు. వారి వారి విధి నిర్వహణలో భాగంగా సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల మెడికల్ ఆఫీసర్లు సూచించిన కార్యక్రమాలను ప్రతి గ్రామంలోన చేపట్టడం జరుగుతుంది. విధి నిర్వహణలో భాగంగా మెడికల్ ఆఫీసర్ అన్ని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వము చేపట్టే అన్ని కార్యక్రమాలను ఎప్పటికీ అప్పుడు నిర్వర్తిస్తూ రిపోర్టులను సంబంధించి డిపార్ట్మెంట్ బంధించిన అన్ని ఇంప్రూవ్ చేయవలసి ఉంటుంది. ఈ నేపథ్యంలో మరుగుడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సంబంధించి నలుగురు ఆశలకు పని ఒత్తిడి ఎక్కువగా ఉంది అని ఒక కంప్లైంట్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి దృష్టికి తీసుకొచ్చారు. దీనిపైన సంబంధిత మెడికల్ ఆఫీసర్ తో మాట్లాడి పరిష్కరిస్తానని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తెలియజేశారు. ఈ నేపథ్యంలో ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు వేణుగోపాల్ సోమవారం కలెక్టర్ ఆఫీస్‌లో జరిగే పిజిఆర్ఎస్ మీ కోసం కార్యక్రమంలో అర్జీ సమర్పించారు. దీనికి ప్రతి స్పందనగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఈ సమస్యను పరిష్కరిస్తానని తెలియజేశారు. దీని తర్వాత ఏపీ ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు వేణుగోపాల్, ఏఐటియుసి నాయకులు చంద్రశేఖర్ మధ్యాహ్నం డిఎంహెచ్ఓ ఆఫీసుకు పదిమంది ఆశాలతో వచ్చి దీనిపైన అర్జీ ఇచ్చి మాట్లాడవలసిందిగా కోరారు. అర్జీ తీసుకున్న తర్వాత జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మంగళవారం పీఎం ఎస్ఎంఎస్ ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమం వినాయక నిమజ్జనాల వద్ద మెడికల్ క్యాంపులో విధులు నిర్వర్తించకుండా, ఈ రెండు ముఖ్యమైన పనులే కాకుండా మరొకటి పిహెచ్సి పరిధిలో జ్వరాలు రిపోర్టు అవుతున్నాయన్నారు. ప్రజల నుంచి సమాచారం అందుకున్న సమయంలో అలాగే మెడికల్ ఆఫీసర్‌కి ఎలాంటి సమాచారం కానీ పర్మిషన్ కానీ తీసుకోకుండా లీవ్ కూడా పెట్టకుండా ఇలా డ్యూటీ సమయంలో రావడం తప్పు అని వారిని సూచించారు. దీన్ని తప్పుగా భావించిన సదరు యూనియన్ జిల్లా నాయకులు నాపై ఫాన్స్ ఇరిగేషన్ ఆపాదిస్తూ ప్రెస్ మీట్ పెట్టి సదరు స్టేట్ మెంట్ ఇచ్చినట్లు తెలిపారు.

మదనపల్లి ప్రభుత్వ సర్వజన భోదన ఆసుపత్రి

ఆప్కాస్ సిబ్బందికి పెండింగ్ వేతనాలు చెల్లించాలి

విశాలాంధ్ర-మదనపలి :మదనపల్లి ప్రభుత్వ సర్వజన భోదన ఆసుపత్రిలో పనిచేస్తున్న ఆప్కాస్ సిబ్బంది 26 మందికి పెండింగ్లో ఉన్న వేతనాలు తక్షణమే చెల్లించాలని ఏఐటీయూసీ ఆదరణలోఆ మేరకు శుక్రవారం కూడా నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మదనపల్లి ప్రభుత్వ సర్వజన భోదన ఆసుపత్రిలో లో దాదాపు 26 మంది అవుట్ సోర్సింగ్ (ఆప్కాస్) సిబ్బంది పనిచేస్తున్నారని వీరిలో నలుగురుకి 13 నెలలుగా,మరో 22 మందికి ఏడు నెలలుగా వేతనాలు రాలేదని, జీతాలు లేని కారణంగా ఆప్కాస్ సిబ్బంది కుటుంబ సభ్యుల పోషణ, పిల్లలు చదువులు,ఇంటి అద్దెలు చెల్లించలేక అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించాలని ఆప్కాస్ సిబ్బంది ఒకవైపు డ్యూటీలు చేసుకుంటూ మరో జీతాలు కోసం వారం రోజులుగా ఆసుపత్రి ముందు నిరసనలు తెలియజేస్తున్నా స్థానిక ఆసుపత్రి సూపరింటెండెంట్ ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆప్కాస్ సిబ్బంది పట్ల సూపరింటెండెంట్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు పట్టణ కార్యదర్శి తిరుమల ముబారక్ చంద్ర మల్లికార్జున సుబ్రమణ్యం మాధవి రేవతి తులసి ప్రభావతి అమ్మ ఉష చంద్రిక గంగాదేవి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వినాయకుడి నిమజ్జనంలో గొడవ..

సహచరులు బట్టలు చింపేసారని యువకుడు ఆత్మహత్యయత్నం..

చికిత్స పొందుతూ మూడు రోజుల తర్వాత మృతి...

విశాలాంధ్ర-మదనపల్లి :వినాయకుడి నిమజ్జనం సందర్భంగా యువకుల మధ్య జరిగిన గొడవ ఓ యువకుడి బలవన్మరణానికి కారణమైంది. ఈ విషాదకర ఘటనపై తంబళ్లపల్లె పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. మండలంలోని కోసువారిపల్లె పంచాయతీ, దిగువ ముత్ర వారిపల్లెకు చెందిన ధనంజయ (19) ఈ నెల10న గ్రామంలో వినాయకుడి నిమజ్జనం జరుగు తుంటే వెళ్ళాడు. సహచరులు రంగులు చల్లడంతో గొడవ పడ్డాడు. దీంతో అతని బట్టలు చిరిగిపోయాయి. దీంతో తీవ్ర మనస్థాపం చెందిన ఆ యువకుడు ఇంటి కొచ్చి పురుగు మందు తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడు. కుటుంబీకులు గమనించి వెంటనే బాధితున్ని మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తీసుకువచ్చి చికిత్సలు అందించారు. అయినా అతని ఆరోగ్యం కుదుటపడక పోవడంతో డాక్టర్ల సలహా మేరకు అక్కడ నుంచి బెంగళూరుకు తీసుకెళ్లగా, శుక్రవారం మృతి చెందాడు. కేసు దర్యాప్తులో ఉందని పోలీసులు తెలిపారు.

చీకలబైలులో నారాయణపై దాడి చేసిన వసంత్‌ను వెంటనే అరెస్ట్ చేయాలి : బిఎస్పీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బందెల గౌతం కుమార్

విశాలాంధ్ర-మదనపల్లి :స్థానిక జిల్లా ఆసుపత్రిలో దాడికి గురై చికిత్స పొందుతున్న దళితుడైన నారాయణను బిఎస్పీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బందెల గౌతం కుమార్ పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ చీకిలబైలు గ్రామంలో మూడు రోజులు క్రితం నారాయణ పై దాడి చేసి తల పగలగొట్టి ఏడు కుట్లు పడినప్పటికీ పోలీసులు నిన్న రాత్రి ఎఫ్ఐఆర్ చేయడం జరిగిందన్నారు. వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. మదనపల్లి నియోజకవర్గంలో గత 20 రోజులుగా నాలుగు సంఘటనలు రామసముద్రం మండలం యంబాడి గ్రామంలో,రామసముద్రం మండలం ఆర్ నడింపల్లిలో, మదనపల్లి మండలం పనసమాకులపల్లి లో మదనపల్లి మండలం చీకటిబైలులో ఇలా దళితులపై వరుసగా దాడులు జరుగుతూనే ఉన్నాయని ఎన్ని సంఘటనలు జరిగినప్పటికీ నిర్ణీత సమయంలో ఎఫ్ఐఆర్ కట్టకపోవడం అరెస్టులు చేయకపోవడం వలన దళితులపైన దాడులు జరుగుతున్నాయని దీనిని ఏమాత్రం పట్టించుకోకుండా వ్యవహరిస్తున్న డిఎస్పి కొండయ్య నాయుడు తీరు వలనే ఇలాంటి సంఘటనలు పురాణావృతం అవుతున్నాయన్నారు. కనుక డిఎస్పి కొండయ్య నాయుడు పై వెంటనే శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మదనపల్లిలో ఒక మైనార్టీ శాసనసభ్యుల షాజహాన్ భాషా ఇన్ని సంఘటనలు జరుగుతున్నప్పటికీ ఒక్క బాధితులను కూడా పరామర్శించకపోవడం చాలా బాధాకరమని తెలియజేశారు.జిల్లా ఎస్పీ కూడా దళితుల విషయంలో చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ బాధితులు ఎస్పీని కలిసి విన్నవించుకున్నా ఎటువంటి చర్యలు చేపట్టటం లేదన్నారు. మదనపల్లినియోజకవర్గం,అన్నమయ్య జిల్లాలో విపరీతంగా దళితులపై జరుగుతున్న దాడులను ఉన్నతాదికారులు పట్టించుకుని దీనిని అదుపు చేయాలని కోరారు.

నిత్యావసర సరుకుల పంపిణీలో మదనపల్లె ఎమ్మెల్యే

విశాలాంధ్ర-మదనపల్లి :విజయవాడ వరద బాధితులకు ఆపన్న హస్తం అందించేందుకు మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాష తమ పార్టీ నాయకులతో కలిసి నేరుగా రంగంలోకి దిగారు. శుక్రవారం విజయవాడలో వరద వల్ల ఇబ్బంది పడుతున్న సింగ్ నగర్, నందమూరి నగర్, రాధానగర్, బాంబే కాలనీ, రాయనపాడు, రాజీవ్ నగర్, ప్రకాష్ నగర్, పాయకాపురం , హుడా కాలనీ, కండ్రిగ, కాలనీలో పర్యటించారు.వరద బాధితులను నేరుగా కలిసి ఇంటింటికీ బియ్యం, నిత్యవసర సరుకులు, కూరగాయలు పంపిణీ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మీకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తారని అక్కడి ప్రజలకు ధైర్యం చెప్పారు. ఎవరూ అధైర్య పడొద్దని సాధారణ పరిస్థితులు నెలకొనే వరకు రాష్ట్ర ప్రభుత్వం, దాతలు అన్ని విధాలా ఆదుకుంటారని తెలిపారు. ఆయా కాలనీల్లో ప్రతి ఇంటికి వెళ్లి నిత్యావసర సరుకులతో పాటు కూరగాయలు,గ్యాస్ స్టౌవ్ లు, బెడ్ షీట్ అందజేశారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే తో పాటు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మాజీ టౌన్ బ్యాంక్ చైర్మన్ నాదెళ్ల విద్యాసాగర్, రాష్ట్ర తెలుగు రైతు కార్యనిర్వాహక కార్యదర్శి బాలు స్వామి, సీనియర్ అడ్వకేట్ గణపతి నాయుడు మరియు మున్సిపల్ కమిషనర్,కార్యకర్తలు పాల్గొన్నారు.

సీతారాం ఏచూరి మృతి కార్మిక వర్గానికి తీరని లోటు

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: భారత కమ్యూనిస్ట్ పార్టీ సిపిఎం జాతీయ కార్యదర్శి ఉద్యమ యోధుడు సీతారాం ఏచూరి ఆఖస్మిక మృతి పేద బడుగు బలహీన వర్గాలకు, కార్మిక వర్గానికి తీరని లోటని అన్నమయ్య జిల్లా సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్ పేర్కొన్నారు.శుక్రవారం ఉదయం చిట్వేల్ మండల కేంద్రంలోని విద్యాశాఖ కార్యాలయం వద్ద సిపిఎం పార్టీ అద్వర్యంలో కార్యకర్తలతో కలిసి సీతారాం ఏచూరి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే రాజకీయాలలో ప్రవేశించారన్నారు.రాజ్యసభ సభ్యులుగా అన్ని కార్మిక వర్గాలకు ఎనలేని సేవలు అందించారని కొనియాడారు.ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటాలు చేసి సాదించారన్నారు. ఉద్యమాలకు జీవితాన్ని అంకితం చేశారన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పందికాళ్ల మణి, సిఐటియు మండల అధ్యక్షులు సి పుల్లయ్య,మండల కార్యదర్శి జాన్ ప్రసాద్ సిపిఎం పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

వినాయక నిమజ్జనంలో పాల్గొన్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తనయుడు నిచ్చల్ నాగిరెడ్డి

విశాలాంధ్ర-సంబేపల్లి : సంబేపల్లి మండలంలోని సంబేపల్లి టౌన్ పరిధిలో శుక్రవారం నిర్వహించిన వినాయక నిమజ్జనం కార్యక్రమంలో రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తనయుడు టిడిపి యువ నాయకులు నిచ్చల్ నాగిరెడ్డి విగ్రహ కమిటీ ఆహ్వానం మేరకు వినాయక నిమజ్జనం కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా టిడిపి యువ నాయకులు నిచ్చల్ నాగిరెడ్డి మాట్లాడుతూ వినాయక నిమజ్జనం కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు కమిటీ సభ్యులు ప్రజలు గత వారం నుండి స్వామి వారికి నిష్ఠ నియమాలతో పూజలు , అన్నదాన కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం చాలా సంతోషం అన్నారు ఈ సందర్భంగా సంబేపల్లి మండల టిడిపి నాయకులు మాజీ సర్పంచ్ నాగేశ్వర నాయుడు మరియు టీడిపి కార్యకర్తలు కమిటి సభ్యులు నిచ్చల్ నాగిరెడ్డికి ఘన స్వాగతం పలికి గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నల్ల గంగమ్మ స్టోన్ క్రషర్ యజమాని ఉరిమి శ్రీనివాసులు నంది బోర్ వెల్స్ సురేష్ రెడ్డి ,వేణుగోపాల్ నాయుడు,రెడ్డి కుమార్,ధన,సురేష్,వల్లేపు సతీష్, వల్లెం వెంకటేష్ ,గణేష్ ,అంజినేయులు పాల్గొన్నారు.

విజయవాడ వరద ప్రాంతాల పరిశీలించిన కమిషనర్ నందన్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కమిషనర్ వై.ఓ. నందన్ విజయవాడలో వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్శనలో, వైయస్సార్ కాలనీ జక్కంపూడి, పాముల కాలువ, అంబాపురం ప్రాంతాలు,ఇతర వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్శనలో, ఇంటి నుండి వచ్చిన పూడికలను తొలగించేందుకు 200 పారిశుద్ధ కార్మికులను నియమించారు. పూడికలు, వ్యర్థాలను ప్రతిరోజూ శుభ్రం చేసేలా చర్యలు చేపట్టారని తెలియజేశారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో నీటిని మోటార్ల సహాయంతో తొలగించే పనులను కూడా పరిశీలించారు. వాగులలో నీరు సజావుగా వెలువడేందుకు హిటాచిల ద్వారా మార్గాలను ఏర్పరిచారు. ప్రజలతో సమావేశమై, పారిశుద్ధపరంగా మరియు ఆరోగ్యపరంగా తగు సూచనలు అందించారు. మీ సహకారం పర్యావరణాన్ని, ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది అని తెలిపారు.

పీలేరు ఎమ్మెల్యే కిషోర్‌కు జన్మదిన శుభాకాంక్షలు

విశాలాంధ్ర- పీలేరు: పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి కి పీలేరు పట్టణ టీడీపీ ముస్లిం నాయకుడు, తెలుగు యువత టీడీపీ అధ్యక్షులు నల్లా రి రియాజ్, కావలిపల్లి చిన్న స్వయంగా హైద రాబాద్‌కు వెళ్లి ఎమ్మెల్యే కిషోర్‌కు జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాటలాడుతు ఉమ్మడి చిత్తూరు జిల్లాలో టీడీపీకి బలమైన నాయకుడు,మంచి మనసున్న రాజు పీలేరు లో టీడీపీ కి పూర్వవైభవం తెచ్చిన యువ కిశోరం తమ నేత పీలేరు టీడీపీ ఎమ్మెల్యే నల్లారి కిషోర్ రెడ్డి అని కొనియాడారు.

యర్రగుంట్లపల్లిలో ఘనంగా టీడీపీ జాతీయనేత జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర- పీలేరు: తెలుగు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజక వర్గ శాసన సభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు పీలేరు మండలం ఎర్రగుంట్లపల్లి గ్రామం చిత్తూ రు రోడ్డులోని ఎస్టీ కాలనీలో ఘనంగా జరిగాయి.పీలేరు మండల ప్రధాన కార్యదర్శి పసుపులేటి లక్ష్మీకర, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు ప్రభాకర రాజు, ఎర్రగుంట్లపల్లి టీడీపీ నాయ కులు దిన చంద్రారెడ్డి, గ్రామ యువ నాయకులు రెడ్డి శేఖర్, మిలటరీ,టీడీపీ నాయకులు శివారెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా ప్రియతమ నేత ఎమ్మెల్లే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి కూటమి ప్రభుత్వంలో ఉన్నతమైన పదవులు చేపట్టి,ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో ప్రజలకు సేవ చేస్తూ ప్రజల గుండెల్లో మంచి నాయకుడిగా ఎద గాలని ఇలాంటి జన్మదిన వేడుకలు ఎన్నో జరుపుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో పసల రెడ్డెప్ప, వెంకట సుబ్బయ్య, రాజన్న, సాంబ శివనాయుడు,శ్రీనివాసులురెడ్డి, కేశవ రాజు, శివ కుమార్ రాజు, రత్నన్న, భరత్ కుమార్ రాజు,రవీంద్ర, రమేష్, వంశీ,యువరాజు, బసిరెడ్డిగారిపల్లి భాస్కర రెడ్డి, డి అమరనాద రెడ్డి, బి సహదేవయ్య, బెస్తపల్లి చిన్నబ్బ, శివ బాబు, ముద్దు కృష్ణ, రామ్మోహన్, చంద్రయ్య, రామచంద్ర, రాజేంద్ర, చరణ్ కుమార్,రాజేంద్ర రాజు,ముడుపుల వేముల వారిపల్లి నుండి బారేష, రమేష్ నాయక్, వెంకటరమణ నాయక్, రామాంజులు, మోహన,అనీల్ కుమార్ రాజు, సుబ్బయ్య, వినోద్, మురళి, కేశవ, ముని శేఖర, ప్రకాష్, రాఘవ రాజు, సురేంద్ర,ఉప్పలపాటి రాజా, రెడ్డిశేఖర్ రాజు,కుమార్ రాజు, బాబు రెడ్డి,నారాయణ రాజు,రవి, వేణు, తదితరులు పాల్గొన్నారు.

గత ప్రభుత్వంలో జరిగిన భూకబ్జాలపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - బద్వేలు : స్థానిక జనసేన కార్యాలయంలో శు క్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బద్వేలు నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త బసవి రమేష్ మాట్లాడుతు బద్వేల్ మున్సిపాలిటీలో గత ప్రభుత్వం వైయస్సార్సీపి నాయకులు కుంటలు కాలువలు ఆక్రమించి ఎక్కడపడితే అక్కడ కబ్జాలు చేసి బద్వేల్ నియోజకవర్గంలో ఉన్న గవర్నమెంట్ భూములను స్థలాలను ఇష్టమొచ్చినట్టు ఆక్రమించి ఈరోజు బద్వేల్ నియోజకవర్గం లో వర్షాలు పడితే ఈ వర్షపు నీరు నిలువ ఉంచుకునే చిన్న చిన్న చెరువులు చిన్నచిన్న కాలువలను ఆక్రమించేసి ఇండ్లు కట్టి ఇప్పుడు ఆ వర్షపు నీరు రోడ్లమీద ఇండ్లలోకి ఈ వర్షపు నీరు వచ్చి చేరుతుంది ఎటువంటి పరిస్థితుల్లో అయినా కుంటలను కాలువలను చెరువులను గవర్నమెంట్ భూములను వెనక్కి తీసుకుంటాం చెరువులను గుంట తయారు చేస్తాం ఈ వర్షపు నీరును నిలువ ఉంచుతం ప్రజలకు తాగునీటి సాగునీటికి బద్వేల్ నియోజకవర్గంలో ఏ ఇబ్బంది జరగకుండా చూసుకుంటాం అని బసవి రమేష్ తెలియజేశారు. ఈ సమావేశంలో అనిల్ కుమార్ సురేంద్ర వెంకటసుబ్బయ్య తరుణ్ సుదర్శన్ రెడ్డి కేశవులు సిసింద్రీ వెంకటేశ్వర్లు జన సైనికులు పాల్గొన్నారు.

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

విశాలాంధ్ర - మైదుకూరు : కడప జిల్లా వ్యాప్తంగా 15 రోజుల పాటు వివిధ స్వచ్ఛంద సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో మాదకద్రవ్యాలు నిర్మూలన పక్షోత్స వాలు భాగంగా 5వ రోజు అమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో మైదుకూరు వెంకట రాముడు విఆర్ జూనియర్ కాలేజీలో మాదకద్రవ్యాలపై అవగాహన సదస్సును నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ ఘన మద్దిలేటి కాలేజీ యువతి యువకులను ఉద్దేశించి మాట్లాడుతూ యువత ఎక్కువగా సరదాల కోసం మత్తు పదార్థాలైన సిగరెటు ఆల్కహాల్ గంజాయి వంటి వాటికి అలవాటు పడి తాము సాధించాల్సిన జీవిత లక్ష్యాలను కోల్పోతారని, మత్తు పదార్థాలు తీసుకున్న సమయంలో విచక్షణను కోల్పోయి అసాంఘిక కార్యక్రమాలు పాల్పడి చివరకు కటకటాల పాలై జైలు జీవితం అనుభవించాల్సి వస్తుందని, జీవితంలో ఎప్పుడైనా ప్రభుత్వ ఉద్యోగాల కు అర్హత సాధించలేరని కావున ఎవరు మత్తు పదార్థాలకు బానిస కాకుండా తమ జీవితాన్ని బంగారు బాటలు వేసుకోవాలని అన్నారు.ముఖ్య అతిథిగా విచ్చేసిన సామాజిక ఆరోగ్య కేంద్ర డాక్టర్ గాయత్రి మాట్లాడుతూ మత్తు పదార్థాలకు బానిస అయినవారు అరోగ్య మరియు ఆర్థిక సమస్యల తో పాటు సమాజంలో గుర్తింపును గౌరవాన్ని కోల్పోతారని అన్నరు.జన విజ్ఞాన వేదిక జిల్లా సాంస్కృతిక కన్వీనర్ ఖాజా హుస్సేన్ మాట్లాడుతూ మత్తు పదార్థాలు తీసుకోవడం వలన జరిగే అనర్థాలను విద్యార్థులకు వివరించడం జరిగింది.అనంతరం కాలేజీ యువతి యువకుల చేత మత్తు రహిత సమాజం కోసం ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అమ్మ సేవా సమితి అధ్యక్షులు వాగ్దాడం శివశంకర్, వీరబ్రహ్మేంద్రస్వామి ఆశ్రమ ట్రస్ట్ నిర్వాహకులు వేములూరి మాలకొండయ్య ఆచారి,నారాయణ చారిటబుల్ ట్రస్ట్ సాయి కిరణ్ రాజ్, సామాజిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది సుబ్రహ్మణ్యం,ప్రసాద్, కళాశాల కరస్పాండెంట్ వెంకట్రాముడు ప్రిన్సిపాల్ తిరుమలయ్య, కళాశాల అధ్యాపక సిబ్బంది లు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు అందుకొని నిమజ్జనానికి తరలింపు

విశాలాంధ్ర -బ్రహ్మంగారి మఠం : మండల పరిధిలోని గ్రామాల వారిగా విగ్నేశ్వరుడు గత ఐదు రోజుల నుండి ప్రత్యేక పూజలు అందు కొని అభిషేకాలను కార్యక్రమాలతో పాటు సాంస్కృతి కార్యక్రమాలు ప్రత్యేక భజన కార్యక్ర మాలు అందుకొని భక్తుల మధ్య కోలాటాల అన్నదాన కార్యక్రమాలుమధ్య మేళ తాళాలు మంగళ వాయిద్యాలతో మండల పరిధిలో ఉన్న బ్రహ్మ సాగర్ రిజర్వాయర్లు కీ తరలించారు, ఆలయ సమీపంలో విఘ్నేశ్వరుడు కొత్తూరు, ప్రభునగర్, జింక నగర్ వీరనారాయణపురం నరసన్న పల్లె తోట్లపల్లి, టౌన్ పరిధిలో బద్వేల్ రూట్ లో విఘ్నేశ్వరుని నిమజ్జనం తరలించారు లడ్డును వేలంపాటుకులు వేలం పాట ద్వారా దక్కించుకున్నారు, వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆలయం సమీపంలో లడ్డూను ఇటుకల ప్రసాద్ ప్రభు నగర్‌లో, జోగయ్య వేలంపాటలో దక్కించుకు న్నారు. విగ్రదాతలు ప్రసాద దాతలు లడ్డు దాతలు అన్నదాన దాతలు భారీగా పాల్గొని విగ్నేశ్వరుని నిమజ్జనానికి తరలించారు. బ్రహ్మంగారిమఠం ఎస్సై చంద్ర శేఖర్ తన సిబ్బందితో సాగర్ వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తే ట్రాఫిక్ సమస్యలు లేకుండా చొరవ చూపించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది విగ్నేశ్వరుని భక్తులు తదితరులు పాల్గొన్నారు.

స్కానింగ్ సెంటర్ సిజ్

విశాలాంధ్ర- పీలేరు: పీలేరు పట్టణం లోని నోబుల్ నర్సింగ్ హోమ్ మరియు స్కానింగ్ సెంటర్ పై జిల్లా వైద్యాధి కారులు ఆకస్మిక తనిఖీ చేశారు. ఆ ఆసుపత్రిలో లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వ హిస్తున్నారు. వెంటనే అధికారులు స్కానిం గ్ సెంటర్‌ను సిజ్ చేశారు. గతంలో కూడ పలుమార్లు ఇదే స్కానింగ్ సెంటర్ పై ఇదే విధంగా దాడులు నిర్వహించి సిజ్ చేసి షరా మామూలుగానే కొనసాగిస్తున్నారు. లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరమైన షరా మాములుగానే కొనసాగించడం కొసమెరుపు.

ఈనెల 17 మఠానికి, ఏలూరు ఎంపీ, పుట్టా మహేష్ సుధాకర్ యాదవ్ రాక

విశాలాంధ్ర - బ్రహ్మంగారి మఠం : మండల కేంద్ర పరిధిలోని ఉన్న బ్రహ్మ సాగర్ రిజర్వా యర్ ఎడమ కాల్వ గేట్లు నీరు విడుదల చేసేందుకు మైదుకూరు శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్, ఏలూరు ఎంపీ, పుట్టా మహేష్ యాదవ్ హాజరవుతారు. అందులో భాగంగానే బ్రహ్మ సాగర్ సమీపంలో రోడ్డుకు ఇరువైపులా కంప ముళ్లపదను తొలగించే కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి, తెలుగు గంగ అధికారి నాగేశ్వరరావు కలిసి కంపు చెట్లను తొలగించి కార్యక్రమం చేపట్టారు. అనంతరం బ్రహ్మ సాగర్ అతిథిగెస్ట్ హౌస్ అధికారి తో ముచ్చటించి ఈ నెల 17న ఏలూరు ఎంపీ పుట్ట మహేష్ మైదుకూరు టీడీపీ శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ బ్రహ్మంగారిమఠంకి రాకతో ఏర్పాట్లు చేసేందుకు రోడ్ల పైన ఉన్న కంప చెట్లను తొలగించి వాహనాలకు ఇబ్బంది కలగకుండా చేస్తున్నారు బ్రహ్మ సాగర్ అంతర్భాగమైన ఎడమ కాల్వ గేట్లు ఎత్తివేత నీటిని కిందికి విడుదల చేసి మఠం కలసపాడు కాశినాయన మండలాలకు గ్రామ ప్రాంతాల రైతులకు సాగునీరు కొరకు ప్రభుత్వం అనుముత్తుతో నీటిని విడుదల చేసేందుకు వస్తున్నారని అందులో భాగంగానే ఏర్పాట్లను చేస్తున్నామన్నారు వీరితోపాటు జిల్లా కలెక్టర్ వచ్చే అవకాశం ఉందని, బద్వేల్ మాజీ శాసనసభ్యురాలు విజయమ్మ, బద్వేల్,తెలుగు పార్టీ యువ నాయకులు, రిస్విత్ రెడ్డి, తెలుగు గంగ అధికారులు ఇరిగేషన్ ఏఈలు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, సాంబశివరెడ్డి పూజా శివ యాదవ్, లగసాని, గంగరాజు,సుధాకర్ యాదవ్ నాగయ్య యాదవ్,, శీను మస్తాన్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

వాడవాడలా నల్లారి సోదరుల జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర- పీలేరు : నియోజకవర్గంలోని పీలేరు,కలికిరి,కలకడ,కేవీ పల్లి,వాల్మీకి పురం, గుఱ్ఱం కొండ ఆరు మండలాల పరిధి గ్రామ,పట్టణాల్లో ఉమ్మడి మాజీ ముఖ్యమంత్రి, భారతీయ జనతాపార్టీ జాతీ య కార్యవర్గ సభ్యులు నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి, తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు శాసన సభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు కోలాహలంగా కొనసాగాయి.కూటమి శ్రేణులు, కార్యకర్తలు,నల్లారి అభిమానులు నడుమ ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉవ్వెత్తున ఎగిశాయి.వారు కూటమి ప్రభుత్వంలో ఎన్నో విలువైన పదవులు అధిష్టించి, అధిరోహించి ఉన్నత శిఖరాలను చేరాలని, ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరారు.కేక్ కటింగ్ లతోపాటు, మిఠాయిలు పంచుతూ అడుగడుగునా అభిమానుల నినాదాలు, కేరింతలతో అదరహో అనిపించారు.62సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ చరిత్ర కలిగిన నల్లారి కుటుంబంలో సోదరులు కిరణ్ కుమార్ రెడ్డి, కిషోర్ కుమార్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఒకే రోజు రావడంతో అభిమానులు కేక్ కటింగ్, అన్నదాన కార్యక్రమం లాంటి కార్యక్రమాలు పండుగ వాతా వరణంలో వాడవాడలా పుట్టినరోజు వేడుకలు జరుపు కొన్నారు.ఈ కార్యక్ర మంలో టీడీపీ, బీజేపీ,జనసేన శ్రేణులు నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొని కార్య క్రమాన్ని విజయవంతం చేశారు.

మదనపల్లె టూ టౌన్ ఎస్.ఐ.గా రవి కుమార్

విశాలాంధ్ర-మదనపల్లి :మదనపల్లె టూ టౌన్ ఎస్.ఐ.గా రవి కుమార్ శు క్రవారం బాధ్యతలు చేపట్టారు. బదిలీల ప్రక్రియలో భాగంగా ఆయన రామసముద్రం నుండి మదనపల్లి టూ టౌన్ కు వచ్చారు. ఈ సందర్భంగా నూతన ఎస్.ఐ రవికుమార్ మాట్లాడుతూ టూ టౌన్ పరిధిలో నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు. గతంలో తాను మదనపల్లె తాలూకా ఎస్.ఐ.గా విధులు నిర్వహించానని, ఆ అనుభవం తనకు ప్రస్తుతం దోహదపడుతుందన్నారు. పట్టణ ప్రజలు, యువత అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, తద్వారా ప్రశాంత వాతావరణం నెలకొల్పడానికి సహకరించాలని కోరారు. నూతన ఎస్.ఐగా బాధ్యతలు స్వీకరించిన రవికుమార్ కు పోలీస్ అధికారులు, పలువురు పోలీస్ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

మీట్స్ కళాశాలలో 3.డి వర్క్ షాప్

విశాలాంధ్ర -మదనపల్లి : మదనపల్లి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్ కళా శాలలో మెకానికల్ ఇంజనీరింగ్ విభా గం వారు "డిజైన్ ఆప్టిమైజేషన్ పార్ట్ ప్రింటింగ్‌పై హ్యాండ్స్-ఆన్ 3డి పీ వర్క్‌షాప్"ను నిర్వహించినారు. ఈ కార్యకమానికి రిసోర్స్ పర్సన్ గా డాక్టర్ సోలమన్ బాబీ, డైరెక్టర్ (శిక్షణ), ఈ ఓ ఎస్. ఈ ఒ ఎస్ ఇండియా ప్రైవేట్. లిమిటెడ్ బెంగళూరు పాల్గొనున్నారు. కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ ఫ్యూజ్డ్ డిపాజిషన్ మోడలింగ్ . ఎం డి ఎం, సెలెక్టివ్ లేజర్ సింటరింగ్ ఎస్ ఎల్ ఎస్, డైరెక్ట్ మెటల్ లేజర్ సింటరింగ్ డిఎంఎల్ఎస్ తో సహా వివిధ రకాల 3 ప్రింటింగ్ సాంకేతికతలను విద్యార్థులకు వివరించారు. పరిశ్రమల్లో వీటిని వాడే విధానాలను, ప్రింటింగ్ సాంకేతిక అంశాలను అర్థం చేసుకోవడానికి ఇది ఒక మంచి ప్లాట్ ఫారం అని ఆయన అన్నారు. 3డి ప్రింటింగ్ సి ఎ డి మోడల్ లేదా డిజిటల్ 3డి మోడల్ త్రిమితీయ వస్తువు యొక్క నిర్మాణం అని, 3డి ప్రింటింగ్ దాని అనేక ప్రయోజనాల కారణంగా ఇంజనీరింగ్ రంగంలో వేగంగా ప్రాముఖ్యతను సంతరించుకుంది అని అన్నారు. 3డి ప్రింటింగ్ యొక్క దృష్టి డిజైన్, వ్యక్తిగతీకరణ, వికేంద్రీకరణ మరియు ప్రత్యామ్నాయ పద్ధతుల ద్వారా గతంలో అసాధ్యమైన ప్రక్రియలను సులువు తరం చేయడం లో ప్రాముఖ్యతను సంతరించుకుందని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో సి. కరుణాకరన్, డిజైన్ ఇంజనీర్, ఇండియా ప్రైవేట్. లిమిటెడ్, సెల్వనాయకం, ఇంజనీర్, ఇండియా ప్రై. లిమిటెడ్ లు మరో రిసోర్సు పర్సన్ గా పాల్గొన్నారు.

చెత్తనిల్వ ఉంచకూడదు: అదనపు కమిషనర్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : నగరంలో చెత్త నిల్వ ఉండకూడద నీ అదనపు కమిషనర్ కే. రాకేష్ చంద్రం అన్నారు శుక్రవారం నగరం లోని పలు ప్రాంతాలు పారిశుద్ధ్యంపై తిరిగి సమస్యలు ఉన్నచోట సంబంధిత శానిటేషన్ విభాగాలతో మాట్లాడుతూ నగరంలో ఎక్కడ చెప్తా కూడదు అని ఆదేశించారు. ఆయన మాట్లాడుతూ కమిషనర్ వై.ఓ. నందన్ ఆదేశాల మేరకు, మార్నింగ్ విసిట్‌లో భాగంగా చెన్నూరు బస్టాండ్, అల్మాస్ పేట, మరియు నకాష్ ప్రాంతాలను సంద ర్శించామని తెలిపారు. చెన్నూరు బస్టాండ్ నందు పారిశుద్ధ కార్మికుల హాజరు పత్రాలను పరిశీలించి, వీధుల్లో చెత్త పాయింట్లను ప్రతిరోజూ శుభ్రం చేయాలని ఆదేశించారు. అల్మాస్ పేట నందు పెద్ద కాలువల పూడికలను తొలగించి, వ్యర్థాలను వెంటనే తొలగించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

జీవనజ్యోతి పాఠశాల వాహనాలపై ఫిర్యాదు

విశాలాంధ్ర-యర్రగుంట్ల : స్థానిక పురపాలిక పరిధిలోని జీవనజ్యోతి పాఠశాలకు చెందిన వాహనాలు తరచూ ప్రమా దాలకు గురవుతున్న నేపథ్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అధికారులకు ఫిర్యాదులు వెళ్లినట్లు సమాచా రం. అలాగే రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, రవాణా మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డిల దృష్టికి కూడా ఫిర్యాదు వెళ్లినట్లు తెలిసింది. కొన్ని మాసాల క్రితం ఈ పాఠశాలకు చెందిన వ్యాన్ వీరపునాయునిపల్లె మండలం ఎలంకూరు పల్లె గ్రామం నుండి విద్యార్థులతో ఇక్కడికి వస్తూ మార్గ మధ్యలో తుమ్మలపల్లె గ్రామ సమీపంలో బోల్తా కొట్టిన విషయం తెలిసిందే. తాజాగా ఇదే పాఠశాలకు చెందిన వాహనం మండల పరిధిలోని కదిరివారిపల్లె క్రాస్ రోడ్డు వద్ద ఓ ద్విచక్రవాహనాన్ని ఢీకొని ఓ వ్యక్తిని గాయాలపాలు చేసిన ఘటన కూడా విదితమే. ఈ నేపథ్యంలో పాఠశాలకు చెందిన వాహనాల పరిస్థితిని ఆరా తీయగా వాహనాల కండీషన్ సరిగా లేకపోవడం, లైసెన్సులు లేని డ్రైవర్లతో సదరు వాహనాల ద్వారా విద్యార్థులను పాఠశాలకు చేరవేస్తు న్నట్లు తెలుస్తోంది. రవాణా శాఖ యంత్రాంగం నిర్లక్ష్యంతో ఇలాంటి వాహనాలు రోడ్లపై సంచరిస్తున్నాయన్న అపవాదు బలంగా ఉంది. ఇదిలా ఉండగా వాహనాల అంశంపై ఫిర్యాదులు వెళ్లిన నేపథ్యంలో శుక్రవారం మండల విద్యాశాఖాధికారి హడావుడిగా పాఠశాలకు చేరుకొని సంబంధిత డ్రైవర్లతో సమావేశం నిర్వహించడం గమనార్హం.

మోడీ నిర్ణయాలు చారిత్రాత్మకం

విశాలాంధ్ర -రాజంపేట: దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం ఆయుష్మాన్ భారత్, జన ఆరోగ్య యోజన విస్తరణకు ఆమోదం తెలిపిన కేంద్ర మంత్రివర్గం ఇది ఒక చారిత్రాత్మక మని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నం ద్యాల జిల్లా ఇంచార్జ్ పోతు గుంట రమేష్ నాయుడు శుక్రవారం తెలిపారు. అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం చారిత్రాత్మ క నిర్ణయం ఆయుష్మాన్ భారత్ జన ఆరోగ్య యోజన విస్తరణకు ఆమోదం తెలిపిన కేంద్ర మంత్రివర్గం,3వేల 437 కోట్లరూపాయలతో వృద్ధులకు వైద్యం అందించాలనే కేంద్రం నిర్ణయం అభినందనీయం అన్నారు. ఈ సందర్భంగా నరేంద్ర మోడీ కి ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవా దాలు తెలిపారు. ఇప్పటికే ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ కింద 5 లక్షల రూపాయలు భద్రతతో దేశంలో ఎక్కడైనా చూపిచ్చుకునే అవకాశం ఉన్న విషయం మనకు తెలిసిందేనని, దానికి అదనంగా ఇది 70 సంవత్సరాల పైబడిన వారికి చేయడం ఎంతోమందికి ఇది ఉపయోగకరమైన నిర్ణయమని తెలిపారు.

జర్నలిస్టుల సంక్షేమమే రాజంపేట ప్రెస్‌క్లబ్ లక్ష్యం

- అట్టహాసంగా నూతన కార్యవర్గం ఎన్నిక
- అధ్యక్షులుగా బచ్చేటి భాస్కర్, కార్యదర్శిగా మందా శివయ్య

విశాలాంధ్ర -రాజంపేట: రాజంపేట కేంద్రంగా పనిచేస్తున్న ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల సంక్షేమమే లక్ష్యంగా రాజంపేట ప్రెస్ క్లబ్ కమిటీ ముందుకు సాగాలని సీనియర్ పాత్రికేయులు కళాంజలి అప్పారావు, తాలూకా అధ్యక్షులు ఇండ్లూరి వెంకటరెడ్డి, గౌరవ అధ్యక్షులు జవ్వాజి మల్లికార్జున అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలోని స్థానిక మం డల పరిషత్ సభా భవనంలో రాజంపేట ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టుల సంక్షేమాన్ని కూటమి ప్రభుత్వం బాటలు వేయలన్నారు. అర్హులైన జర్నలిస్టులందరికీ ఇంటి స్థలాలను మంజూరు చేసేందుకు కృషి చేయాలన్నా రు. అక్రిడేషన్ల మంజూరిలో షరతులు విధించరా దన్నారు. విద్య, వైద్యంతో పాటు జర్నలిస్టుల సంక్షేమా నికి పెద్దపీట వెయ్యాలన్నారు. నూతనంగా బీజం వేసుకున్న రాజంపేట ప్రెస్ క్లబ్ కమిటీ జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యంగా పని చేయాలని ఆకాంక్షించారు. రాజంపేట కేంద్రంగా పనిచేస్తున్న జర్నలిస్టులకు ఏ కష్టం వచ్చినా ముందుండి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించాలని కోరారు.

నూతన కార్యవర్గం ఎన్నిక: రాజంపేట ప్రెస్ క్లబ్ గౌరవ తాలూకా అధ్యక్షులుగా వెంకటరెడ్డి (సాక్షి) గౌరవ అధ్యక్షులుగా జవ్వాజి మల్లికార్జున (వార్త) ఎస్ అప్పారావు(ఆంధ్రభారతి)ఈశ్వరయ్య (ఏబీఎన్)గౌరవ సలహాదారులుగా కొత్తపల్లి గణేష్,(సాయంకాలం) మలిశెట్టి సుబ్బ నరసింహులు(అన్నమయ్య బుక్) నాగరాజు ఆచారి (ఆచార్య టీవీ)అధ్యక్షులుగా బచ్చేటి భాస్కర్ (విశాలాంధ్ర) ఉపాధ్యక్షులుగా ఓబులేసు (ఐన్యూస్) శివయ్య నాయుడు (ఆంధ్రప్రభ)వామంచి హరి (టీవీ5) రమణ (దిశ)ప్రధాన కార్యదర్శిగా మందా శివయ్య (ఆంధ్ర ప్రభ),కోశాధికారిగా బాలి పోగు సునీల్ (ప్రజాశక్తి)కార్య నిర్వాహక కార్యదర్శులుగా ఉదయగిరి కళ్యాణ్(ఆంధ్రజ్యోతి) ఎం. శ్రీహరి (సుమన్ టీవీ) నామ నరసింహ (నేటి సూర్య) బి. నాగేంద్రప్రసాద్ (నేటి మన దేశం)ఈ. శివయ్య(మహా న్యూస్)సహాయ కార్య దర్శులుగా ప్రశాంత్ (ప్రైమ్ 9)వామంచి వెంకటసుబ్బయ్య (అంతరాత్మ)చొదవరం నరసింహ (టీవీ15) పసుపు లేటి దుర్గయ్య (జీ తెలుగు) కార్యవర్గ సభ్యులుగా రాయలు (తరంణం)పి. దివాకర్ (అక్షర టైమ్స్) టి.చంద్రశేఖర్ (అంకుశం)కె. మధుసూదన్ (ఆంధ్రప్రభ) చమర్తి వెంకటేశ్వర రాజు, సుధాకర్ (డ్రీమ్ టైమ్స్) శివ (ఎన్ఎస్ టీవీ)సంపతి. కృష్ణయ్య (ప్రజా కీర్తి) విజయ్ కళ్యాణ్ (ప్రజా విలేఖరి)లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాజంపేట ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గానికి ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులతో పాటు కమిటీ సభ్యులు మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తామన్నారు.

భక్తిశ్రద్ధలతో అన్నదానం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగరంలోని 12 వ డివిజన్ పకీరు పల్లె యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఘన నాధుని ఉత్సవాల లో భాగంగా శుక్రవారం కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి హాజరై మాట్లాడు తూ ఫకీరు పల్లె లో వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా డివిజన్ నాయకులు మజ్జారీ జయరాం ఏర్పాటుచేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమం గొప్ప విషయం అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవి రెడ్డిని కలిసి ఫకీరు పల్లె యూత్ ఫోటోలు దిగారు. ఈ సందర్భంగా భక్తి శ్రద్ధలతో యూత్ ఆధ్వర్యంలో ఇటువంటి కార్యక్రమాలు చేయడం సంతోష్ దగ్గర విషయం అన్నారు. ప్రతి గ్రామంలో యువత ఇలానే ముందుకొచ్చి కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. అనంతరం వినాయక లడ్డు యాలం 40 వేల రూపాయలకు ఫకీరు పల్లె లోని పేయ్యాల వారి కుటుంబ సభ్యులు కైవసం చేసుకున్నారు ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు గోవర్ధన్ రెడ్డి హరిప్రసాద్ జయరాం పక్కీరు పల్లె గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

భక్తి భావాన్ని అలవర్చుకోవాలి

విశాలాంధ్ర-రాయచోటి : ప్రస్తుత సమాజంలో ప్రజలందరూ భక్తి భావాలు అలవర్చుకొని సంతోషంగా జీవించాలని మానవతా సంస్థ చైర్మన్ అరమాటి శివగంగ రెడ్డి కోరారు. రాయచోటి పట్టణం గాలివీడు రోడ్డు సరస్వతి నగర్‌లో ఏర్పాటు చేసిన వినాయకుడిని దర్శించుకున్నారు. వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు వారిచే స్వామివారికి ప్రత్యేక పూజలు గావించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం కమిటీ సభ్యులు దుశ్శాలువాతో సన్మానించి పూలమాలతో సత్కరించారు. వినాయక కమిటీసభ్యులు ముగ్గుల పోటీలు నిర్వహించారు. పోటీలలో పాల్గొన్న నలుగురు మహిళలు వేసిన ముగ్గులను ప్రథమ ద్వితీయ తృతీయ చతుర్థిగా ఎంపిక చేసి శివ గంగిరెడ్డి చేతుల మీదుగా నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య తీర్చిన మంత్రి

విశాలాంధ్ర-రామాపురం: మండలం లోని చిట్లూరు గ్రామం,చెరువు ముందర పల్లి లో గత కొంతకాలంగా తాగునీటి సమస్యతో గ్రామస్తులు ఇబ్బంది పడుతుండడం తో గ్రామస్తులు ఈ విషయాన్ని రవాణా , యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి దృష్టికి తీసుకు పోవడం తో వెంటనే స్పందించి మంత్రి ప్రత్యేక నిధులు తో ఆ గ్రామానికి కొత్త గా పైప్లైన్ వేయించారని గ్రామస్తులు తెలి పారు. మంత్రి రాంప్రసాద్ రెడ్డి సోదరుడు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి గత సోమవారం ఆయన రామాపురం పర్యటనలో భాగంగా ఆయన దృష్టికి తీసుకురావ డం తో ఆయన వెంటనే స్పందించి కొత్త పైపులైన్లు వేర్పాటు చేసి నీటి సమస్యను పరిష్కరించడంతో గ్రా మ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

నేడు సరఫరాలో అంతరాయం

విశాలాంధ్ర-యర్రగుంట్ల : ఎర్రగుంట్ల పట్టణంలోని పలు ప్రాంతాలలో నేడు (శనివారం) విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ప్రియదర్శన్‌రెడ్డి తెలిపారు. ఇండస్ట్రియల్ ఎస్టేట్, హను మనగుత్తి రోడ్డు, ప్రొద్దుటూరు రోడ్డు, కడప రోడ్డు, వేంపల్లి రోడ్డు తదితర ప్రాంతాల్లో ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేయడం జరుగు తుందని ఆయన వివరించారు. ఈ సమయంలో లూజుగా ఉన్న విద్యుత్ తీగలను సరిచేయడం, తీగల మధ్య ఉన్న చెట్ల కొమ్మలను తొలగించడం వంటి పనులను చేపట్టనున్నట్లు ఆయన వివరించారు. సరఫరాలో కలుగు అంతరాయానికి ప్రజలు సహకరిం చాలని కోరారు.

గంజాయి, మత్తు, మాదకద్రవ్యాలపై అవగాహన సదస్సు



విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: ఉమ్మడి కడప జిల్లా స్వచ్ఛం ద సంస్థల సమన్వయంతో, అమ్మా హెల్పింగ్ హ్యాండ్స్ (కువైట్) ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు మున్సి పల్ హైస్కూల్ 2వ వార్డు విద్యా ర్థులకు గంజాయి, మత్తు మరియు మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ప్రొద్దుటూరు ఎక్సైజ్ డిపార్ట్మెంట్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ యనమల సిద్ధార్థ యాదవ్, గవర్నమెంట్ సివిల్ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ నరసింహ పాలిమెర, వికసిత ఫౌండేషన్ అధ్యక్షు రాలు శూలం లక్ష్మిదేవి పాల్గొన్నారు. యనమల సిద్ధార్థ మాట్లాడుతూ యువత ఎక్కువగా మాదకద్రవ్యాలకు అలవాటు పడుతున్నారని, దాని వల్ల సమాజంలో అసాంఘిక కార్య కలాపాలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మత్తులో ఉన్న యువకులు ఇతరులతో అసభ్యంగా ప్రవర్తించడం, దొంగతనాలు చేయడం వంటి ఘటనలు ఎక్కువగా జరుగుతున్నాయని తెలిపారు. మాదకద్రవ్యాల సరఫరాదారులు మరియు వినియోగదారులు ఇద్దరు శిక్షార్హులను, ప్రభుత్వ నార్కోటిక్స్ చట్టాలు ఈ విశయంలో చాలా కఠినంగా అమలవుతు న్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నరసింహ పాలిమెర, శూలం లక్ష్మిదేవి, వాచ్ఎం గీత, శూలం శివప్రసాద్, కొండయ్య, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.